ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -357 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 15 ఏప్రిల్ 2026



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888


# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్

## టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు



## 45 లక్షల మందికి శిక్షణ ప్రణాళిక

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం



**అమరావతి, ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం **మిగతా 2లో...**

# రెండు బిల్లులు గట్టెక్కేనా...?

- రేపు పార్లమెంటు ముందుకు మహిళా, డీ లిమిటేషన్ బిల్లులు
- మూడింట రెండొంతుల ఓట్లకు దూరంగా ఎన్‌డిఎ
- నేడు ఇండియా వేదిక సమావేశం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. రేపు (గురువారం) జరగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఈ బిల్లులను కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంగళవారం ఎంపీలకు సమాచారం ఇవ్వడంతోపాటు, బిల్లు ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులోని అంశాల ప్రకారం ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాలు 850కి చేరనున్నాయి. రాష్ట్రాల్లో 815కు లోక్‌సభ స్థానాలు చేరుతాయని, కేంద్ర పాలిత ప్రాంతాల్లో **మిగతా 2లో...**



# మోదీకి ట్రంప్ ఫోన్...

## 40 నిమిషాల పాటు సంభాషణ

- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు **మిగతా 2లో...**

# బీహార్ కొత్త సిఎం సమ్రాట్ చౌధరీ

- బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా
- కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్



# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర ప్రారంభించిన మంత్రి లోకేశ్



**అమరావతి, ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. **మిగతా 2లో...**



# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి :**
ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2026 ఫలితాలను బుధవారం నాడు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉదయం 10:31 గంటలకు విడుదల చేయనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ **https://resultsbie.ap.gov.in/** ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను సెకన్లలో పొందవచ్చని చెప్పారు. **మిగతా 2లో...**

# తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట



- ఎస్సీ, ఎస్టీలకు పదేండ్లలో దక్కని అవకాశాలు కల్పించాం
- దళితున్ని అధ్యక్షా అనాల్సి వస్తుందని కొందరు అసెంబ్లీకే రావడంలేదు
- బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం : అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
"రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తేడ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించడమేలానో నిరూపించింది బీఆర్.అంబేద్కర్‌డఒకరు దేశానికి స్వాతంత్ర్యం తీసుకొస్తేడ మరొకరు రాజ్యాంగాన్ని రూపొందించి అణగారిన వర్గాలకు దిక్సూచిగా నిలిచారు. గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అంబేద్కర్ పాత్ర అంతే ఉంది. ఇద్దరు ఈ దేశానికి రెండు కండ్లు. నేడు ప్రపంచం అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తోంది. ఆయన ఆశయాలేడ మా ప్రభుత్వ లక్ష్యాలు" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ**మిగతా 2లో...**

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

## : ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ



**అమరావతి, ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-**
చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న**మిగతా 2లో...**



# అమరావతి డిజైన్ల పేరుతో రూ. 400 కోట్ల అవినీతి

## : బుగ్గన రాజేంద్రనాథ్

- అమరావతికి లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్నారని బుగ్గన మండిపాటు
- దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలో నిర్మాణ ఖర్చు ఉందని ఆరోపణ
- అమరావతి కోసం రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెడుతున్నారని మండిపాటు

# మోదీకి ట్రంప్ ఫోన్...

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు.

కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**మొదటి పేజీ తరువాయి**

ఇందుకోసం 95523 00009 నెంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపాలని సూచించారు. అనంతరం వారి హాల్‌టికెట్ వివరాలను నమోదు చేసి ఫలితాలు పొందవచ్చని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, 'ఇది మీ సమయం.. మెరుగైన ఫలితాలతో మెరవండి' అని ఆకాంక్షించారు.

# రెండు బిల్లులు గట్టెక్కేనా...?

**మొదటి పేజీ తరువాయి**

35 వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రతిపక్షాల డిమాండ్లను, చేసిన సూచనలను కేంద్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోద ప్రక్రియలో భాగంగా తప్పనిసరిగా చేయాల్సివున్న రాజ్యాంగ సవరణ అంశం ఆసక్తికరంగా మారింది. దీనికోసం రాజ్యంగ (131వ సవరణ) బిల్లు 2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. అయితే, ఇది ఆమోదం పొందడానికి అవసరమైన మెజార్టీ మార్కుకు ఎన్‌డిఎ దూరంగా ఉండటమే దీనికి కారణం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు సభలో హాజరై ఓటువేసే సభ్యులలో రెండింట మూడో వంతు మంది మద్దతు తెలపడం తప్పనిసరి. దీని ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 540 మంది సభ్యులుండగా, వీరందరూ హాజరై ఓటు వేస్తే కనీసం 360 ఓట్లు అనుకూలంగా రావాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం ఎన్‌డిఎ కూటమికి 293 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. దీంతో అవసరమైన మెజార్టీ మార్కుకు ఎన్‌డిఎ ఎలా చేరుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. దీంతో బుధవారం జరగనున్న ఇండియా వేదిక సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ భేటీ జరగనుంది. బిల్లుల్లో ప్రతిపాదించిన అంశాలపై చర్చించనున్నారు.

## డీలిమిటేషనే అసలు సమస్య

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్ విభజన బిల్లుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్, డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలతో కలిపి మొత్తం 152 మంది ఎంపీలు తీవ్ర అభ్యంతరాలను తెలియజేసినట్లు సమాచారం. ఎన్‌డిఎలో కూడా కొంత అసంతృప్తి కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలకు లేఖలు రాశారు. అదే సమయంలో ఆయన పునర్ విభజన బిల్లు అంశాన్ని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దక్షిణాదికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉండటంతో ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించాలని భావి స్తున్నట్లు సమాచారం. దక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం జరుగుతుందన్న నేపథ్యంలో 16 మంది ఎంపిలున్న టిడిపితో పాటు వైసిపి కూడా ఎలా వ్యవహరిస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో దుమ్మెత్తి పోసుకున్నా కేంద్రంలో మోడీ సర్కారుకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు తమిళనాడులోని డిఎంకె పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని, ద్రవిడ ఉద్యమం నాటి రోజులను గుర్తుకు తీసుకొస్తామని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరించారు. తృణమూల్ కాంగ్రెస్ నేత డెరిక్ ఓబెరిన్ పునర్విభజన బిల్లుకు ఆమోదం పొందడం కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తీసుకొస్తోందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ఈ ప్రక్రియలో పెద్ద ఎత్తున లబ్ధిపొందే అవకాశం ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాద్ పార్టీ ఎటువంటి వైఖరి తీసుకుంటుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ 'జనగణన చేయకుండా పునర్విభజన ఎలా చేస్తారు?' అని ప్రశ్నించారు. అదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆయన మద్దతు ప్రకటించారు.

# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

**మొదటి పేజీ తరువాయి**

భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు.

ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి కూడా ఆంధ్రప్రదేశ్ వేదికగా మారడం గర్వకారణమని అన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 'అమరావతి 1ఎస్' కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని 'అమరావతి 1క్యూ' కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి ఎంతగానో తోడ్పడతాయని వివరించారు.

**క్వాంటం రంగంలో 'ఆత్మనిర్భర్' ఆంధ్రప్రదేశ్**

కేవలం 8 నెలల్లోనే ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. "పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను సూచించాను. దాని ఫలితంగానే ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ టెస్ట్‌బెడ్‌లు సిద్ధమయ్యాయి. వ్యూహాత్మక టెక్నాలజీల్లో ఇకపై భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయడం 'ఆత్మనిర్భర్' కార్యక్రమంలో కీలకమైన అంశం" అని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించిన 10 సూత్రాల్లో డీప్ టెక్ ఒక కీలకమైన అంశమని ఆయన గుర్తుచేశారు.

**డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ**

రాష్ట్రంలో చేపడుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా చంద్రబాబు వివరించారు. "కృష్ణా నదీ తీరంలో అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా, నెట్ జీరో కాన్సెప్ట్‌తో నిర్మిస్తున్నాం. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే డేటా సెంటర్, ఏఐ మౌలిక సదుపాయాలను ప్రారంభిస్తాం. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభమవుతుంది" అని ప్రకటించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్', 'ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్' లక్ష్యాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

**45 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి.. విస్తృత ఉపాధి అవకాశాలు**

సాంకేతికతను కేవలం అనుసరించడమే కాకుండా, ఆవిష్కరణల స్థాయికి ఆంధ్రప్రదేశ్‌ను తీసుకెళ్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం, వైసర్ సంస్థల భాగస్వామ్యంతో 45 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం, డేటా సెక్యూరిటీ వంటి ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తామని వెల్లడించారు. దీనివల్ల ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్, క్రయోజెనిక్స్ వంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని, డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తొలి క్వాంటం టెస్ట్ ఫెసిలిటీ కలిగిన రాష్ట్రంగా ఏపీ**

మైనస్ 273 డిగ్రీల అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద క్వాంటం హార్డ్‌వేర్, సెమీ కండక్టర్లను పరీక్షించేలా ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. ఈ రెండు టెస్ట్‌బెడ్‌ల ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, సర్టిఫై చేసేందుకు అవకాశం ఏర్పడింది. తద్వారా అమరావతి క్వాంటం వ్యాలీ, దేశంలోనే క్వాంటం హార్డ్‌వేర్‌ను ధృవీకరించే సామర్థ్యాన్ని అందిపుచ్చుకుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాందికర్, ప్రధాని సాంకేతిక సలహాదారు అజయ్ సూద్ (వర్చువల్ గా పాల్గొన్నారు), డీఆర్డీఓ డీజీ ఆర్వీ ప్రసాద్, క్యూబిట్ ఫోర్స్ ఫౌండర్ వెంకట సుబ్రమణియన్, ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

**మొదటి పేజీ తరువాయి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు.

ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

**మొదటి పేజీ తరువాయి**

ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

---

# బీహార్ కొత్త సిఎంసమ్రాట్ చౌధరీ



**పాట్నా,ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-** బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు, బలహీన వర్గాలే ముఖ్య పాత్ర పోషించాయన్నారు. పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దర్, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందేశ్రీ పాత్రలను మరిచిపోతారని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందని నొక్కి చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత జరిగిన పదేండ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీలకు దక్కని ఎన్నో అవకాశాలు రెండేండ్లలో కల్పించామని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రితో పాటు ఐదుగురికి మంత్రి వర్గంలో స్థానం కల్పించామన్నారు. స్పీకర్‌గా, ఎమ్మెల్సీలుగా, విప్‌లుగా, కార్పొరేషన్ చైర్మెన్లుగా పదవులు దక్కాయని వివరించారు. దళిత బిడ్డ స్పీకర్‌గా ఉన్నారని అసెంబ్లీకి రాకుండా కొందరు అవమానిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రులుగా దళితులు ఉండొద్దా అని సీఎం ప్రశ్నించారు. దళితులను అవమానపర్చిన వారే ఒకసారి మైక్ ఇవ్వండి అని అడిగేలా ఈ ప్రభుత్వం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు 40 శాతం, డైట్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిది. కులాల అంతరం తొలగిపోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. పేదలకు విద్య అందాలన్న అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. నాణ్యమైన విద్య అందించాలన్న ఆశయంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను తీసుకొస్తున్నాం. పేదలకిచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లల్లో ఎక్కువగా దళితులు, గిరిజనులే ఉన్నారు. 67 వేల ఉద్యోగాలిచ్చాం. అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించాయి. మేం నిరంతరం పనిచేస్తుంటే.. వెనక నుంచి కొందరు కుట్రలు చేసి, గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని ఆ గోతిలోనే పాతిపెట్టే పని ప్రజలే చేయాలి. పదేండ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ ముందుకెళుతున్నాం. పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారా ఆలోచించండి. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో కలిసి రండి" అని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఆదేశాలు పాటించినందుకు దక్షిణాది మూల్యం చెల్లిస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

**డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం**

బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం సీట్లు పెంపును విరమించుకోవాలని కేంద్రానికి సూచించారు. ఈ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న వారికి డీలిమిటేషన్ వల్ల జరిగే నష్టం తెలియక పోవడం శోచనీయమన్నారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్ బిల్లును సైతం ఆమోదింపజేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహనీయున్ని ఇటీవల కొందరు పార్లమెంట్‌లో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాంటి వారందరం ఆయన కల్పించిన హక్కులతోనే ఎదిగామని గుర్తు చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలందరికీ విద్య అందాలనే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, కార్పొరేషన్ చైర్మెన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన దళిత, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరావతి డిజైన్ల పేరుతో రూ. 400 కోట్ల అవినీతి

**: బుగ్గన రాజేంద్రనాథ్**

**అమరావతి, ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్ ):-** రాష్ట్ర రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరును వైసీపీ నేత, మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్రంగా విమర్శించారు. ఈరోజు కర్నూలులో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు.

మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి ప్రభుత్వానికి రూ. 5 వేల కోట్లు కూడా లేవని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల జీతాలకు డబ్బుల్లేవని చెబుతూ... అమరావతిలో మాత్రం లక్షల కోట్లు ఖర్చు చేస్తామనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలోనే నిర్మాణ ఖర్చులు విపరీతంగా ఉన్నాయని, కేవలం డిజైన్ల పేరుతోనే రూ. 400 కోట్ల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. జరుగుతున్న అవినీతి చూసి దేవుళ్లు కూడా భయపడే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు.

చంద్రబాబు ఎప్పుడూ అమరావతి గురించే మాట్లాడుతారు తప్ప, వెనుకబడిన ప్రాంతాల గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. మావిగన్ ప్రతిపాదనతో కేవలం రూ. 20 వేల కోట్లతో రాజధాని నిర్మించుకోవచ్చని అన్నారు. అమరావతి ప్రాంతం రాజధానికి అనువైనది కాదని గతంలో శివరామకృష్ణన్ కమిటీ చెప్పిందని ఈ సందర్భంగా వెల్లడించారు. వికేంద్రీకరణ అంటే ముఖ్యమంత్రికి ఎందుకు కోపమని ఆయన నిలదీశారు.

శ్రీబాగ్ ఒడంబడిక, పెద్దమనుషుల ఒప్పందం వంటి చారిత్రక అంశాలు చంద్రబాబుకు తెలుసా? అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని విమర్శించారు. కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు అమరావతిని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫూలే జ్ఞానధార.. అంబేద్కర్ రాజ్యాంగ శక్తి..

## ఆ వారసత్వానికి ఆధునిక మేధో వారధి

**పాములపాడు; ఏప్రిల్ 14; రిపబ్లిక్ న్యూస్; ---**

డాక్టర్ వి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ భక్తుల సంజీవరాయుడు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులందరూ కలిసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సంజీవరాయుడు మాట్లాడుతూచరిత్రలో కొన్ని తేదీలు కేవలం కాలగణనలో భాగాలు కావు అవి సామాజిక పరివర్తనకు సంకేతాలు. ఏప్రిల్ నెలలో వరుసగా వచ్చే జయంతులు భారత గడ్డపై అణచివేతకు వ్యతిరేకంగా మేధో సూర్యులు ఉదయించిన సందర్భాలను గుర్తు చేస్తాయి. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఈ రెండు జయంతులూ కేవలం స్మరణలు కావు, అవి నేటికీ దిశానిర్దేశం చేసే జీవంత సందేశాలు.

8 పునాది: మహాత్మా జ్యోతిరావు పూలే

"విద్య లేనిదే మతి లేదు, మతి లేనిదే నీతి లేదు, నీతి లేనిదే గతి లేదు" ఈ వాక్యాలు కేవలం సూక్తులు కావు, అవి ఒక సంపూర్ణ విముక్తి తత్వశాస్త్రం.

అజ్ఞానమే అణచివేతకు సాధనంగా ఉన్న కాలంలో, పూలే జ్ఞానాన్నే విముక్తి మార్గంగా చూపారు. ఆయన స్థాపించిన సత్యశోధక సమాజ్ సామాజిక చైతన్యానికి పునాది వేసింది. స్త్రీలకు, అట్టడుగు వర్గాలకు పాఠశాలలు తెరిచి, "జ్ఞానం కొందరికే హక్కు" అనే అబద్ధాన్ని సవాల్ చేశారు. పూలే దృష్టిలో విముక్తి అంటే ముందుగా జ్ఞానం ఎందుకంటే జ్ఞానం ద్వారానే మనిషి తన దాస్యాన్ని గుర్తించగలడు. గుర్తించడమే మొదటి విప్లవం.

నిర్మాణం: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,పూలేను తన



గురువుగా స్వీకరించిన అంబేద్కర్, ఆ జ్ఞాన చైతన్యానికి రాజ్యాంగబద్ధమైన రూపాన్ని ఇచ్చారు. ఏప్రిల్ 14, 1891న జన్మించిన ఆయన భావోద్వేగాలతో కాదు, శాస్త్రీయ దృక్పథంతో సమాజాన్ని విశ్లేషించారు.

"బోధించు సమీకరించు పోరాడు" అనే త్రిసూత్రంలో బోధనకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత, పూలే ఆశించిన విద్యా చైతన్యానికి కొనసాగింపే. భావోద్వేగాల కంటే గణాంకాలకే వ్యవస్థలు తలొగ్గుతాయని ఆయన జీవితంతో నిరూపించారు. పూలే విత్తనం నాటాడు అంబేద్కర్ ఆ విత్తనాన్ని రాజ్యాంగమనే వృక్షంగా పెంచాడు.

% వారసత్వం కొనసాగింపు: పూలే, అంబేద్కర్ నాటిన చైతన్యం ఒక కొత్త రూపంలో కొనసాగుతోందా అనే భావన మనసులో సహజంగా మెదులుతుంది.ఏ ఫైలు ఎక్కడ ఆగుతుందో, ఏ బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరుగుతుందో సంఖ్యలతో, ఆధారాలతో వివరించగలగడం ఆయన ప్రత్యేకత.ఇది అంబేద్కర్ చూపిన మార్గమే వ్యవస్థను లోపలి నుండి అర్థం చేసుకుని, బయటి నుండి ప్రశ్నించడం.

సిద్ధాంత పరంపర: జ్ఞానం్ణ హక్కు్ణ ప్రతినిధిత్వం

ఈ ముగ్గురు మహనీయులు కలిసి ఒక సంపూర్ణ మేధో పరంపరను నిర్మించారు ఒక అసంపూర్ణ వాక్యాన్ని మూడు తరాలు కలిసి పూర్తి చేసిన చరిత్ర:పూలే చెప్పారు జ్ఞానం లేకపోతే విముక్తి లేదు. మొదట చదువుకో, తర్వాత ప్రశ్నించు.

అంబేద్కర్ నిరూపించారు జ్ఞానం హక్కులుగా మారాలి. ప్రశ్నకు రాజ్యాంగబద్ధమైన సమాధానం ఉండాలి.

చిరంజీవులు చూపిస్తున్నారు హక్కులు ప్రతినిధిత్వంగా మారాలి. గణాంకాలతో, విధానాలతో, బడ్జెట్ వాటాతో అది నిరూపితం కావాలి.

ముగింపు: మేధస్సుతోనే సామాజిక న్యాయం

మెజారిటీ దీజ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోవాలంటే కేవలం నినాదాలు సరిపోవు. కులగణన, బడ్జెట్ వాటా వంటి అంశాల్లో శాస్త్రీయ వాదనలు సిద్ధం చేయాలి. భావోద్వేగాల కంటే తర్కానికి ప్రాధాన్యత ఇవ్వాలి. హక్కులు కాగితాలపై కాకుండా ప్రజల చేతుల్లోకి రావాలి.పూలే జ్ఞానం ఇచ్చారు.అంబేద్కర్ హక్కులు ఇచ్చారు.

ఆ హక్కులు నిజంగా ప్రజల చేతుల్లోకి రావాలంటే నేడు గణాంకాలతో పోరాడే మేధస్సు అవసరం.ఈ మేధో పరంపరే సామాజిక అంధకారాన్ని తొలగించే నిరంతర చైతన్య దీప్తి.

# ప్రకృతి వ్యవసాయంలో కప్పట్రాళ్ల గ్రామం ఆదర్శం

## - లండన్ పీహెచ్‌డీ విద్యార్థి భవిక ప్రశంసలు





**దేవనకొండ ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**

కప్పట్రాళ్ల గ్రామాన్ని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పీహెచ్‌డీ అని విద్యార్థిని భవిక, జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మాధురి కలిసి సందర్శించారు.

గ్రామంలోని రంగస్వామి పొలాన్ని పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ చక్రాన్ని పరిశీలించి, రైతులు విత్తనాల ఎంపిక మరియు సాగు విధానాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా పొలంలో మహాగని మరియు టెంకాయ మొక్కలను నాటడం జరిగింది. అలాగే పిఎండిఎస్ విధానంలో విత్తనాలను వేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచుతున్న మామిడి, సపోటా తోటలను కూడా సందర్శించారు.

భవిక మాట్లాడుతూ, గ్రామంలోని రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అభినందించారు. సే ట్రీస్ వంటి సంస్థల సహకారంతో ఆగ్రో ఫారెస్ట్రీ తోటలను అభివృద్ధి చేస్తున్న విధానం ప్రశంసనీయం అని తెలిపారు.

అనంతరం ప్రకృతి వ్యవసాయాన్ని ఆదర్శంగా అమలు చేస్తున్న రంగన్న దంపతులను సన్మానించారు.

తరువాత గ్రామ జ్యోతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆకే రవికృష్ణ ఐపీఎస్ తో వర్చువల్ గా సమావేశమయ్యారు

ఆయన మాట్లాడుతూ కప్పట్రాళ్ల గ్రామం పూర్తిగా ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మారాలని తన ఆకాంక్ష అని తెలిపారు. ప్రతి రైతు ఈ పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఇప్పటివరకు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించారు. మహిళా సంఘాల ద్వారా ఈ విధానాన్ని మరింత ప్రోత్సహించాలని సూచించారు.

జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మాధురి మాట్లాడుతూ కప్పట్రాళ్లలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. త్వరలో బీఆర్‌సీ సెంటర్‌ను ప్రారంభించి, రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ కషాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. శాఖ నుంచి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొదుపు మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వేసవికాలంలో పిఎండిఎస్ విధానాన్ని ప్రతి రైతు పాటించాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

చివరిగా కప్పట్రాళ్ల మల్లికార్జున చీని తోటను పరిశీలించారు. అగ్రో ఫారెస్ట్రీ మోడల్లో చినితోటను అద్భుతంగా సాగు చేస్తున్నారని అభినందించారు. అంతర్ పంటలు వేసుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ జ్యోతి సీఈఓ నారాయణ, మండల టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సంఘ నాయకులు భవాని, అంజనమ్మ, విజయమ్మ, గ్రామ జ్యోతి కోఆర్డినేటర్ చింతమాను రవికుమార్, చాకలి లక్ష్మన్న, ఎర్ర కౌలుట్లయ్య, పాపన్న, దోసకాయ లింగన్న, ఐసిఆర్‌పి రాముడు, సిబ్బంది సుధాకర్, సుంకన్న, ఎంటి సుధాకర్, డి ఎం ఎం టి రంగస్వామి, న్యూట్రిషన్ సిబ్బంది గౌతమి, ప్రసుద తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**:-ఎమ్మెల్యే గిత్త.జయసూర్య -అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి:-సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న**

**పాములపాడులో ప్రజా సంఘాల, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**పాములపాడు ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్:-**

ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, ఎస్పై పి.తిరుపాలు, టిడిపి మండల కన్వీనర్ జి.రవీంద్ర రెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ,టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి సగినాల సురేష్, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు విక్రం గౌడ్, తదితర ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయ సూర్యకు వేంపెంట సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, తదితర నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేయగా, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, సమాజసేవకుడు కే.నాగరాజు, తదితర ప్రజా





సంఘాల నాయకులు అంబేద్కర్ జ్ఞాపికను చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సామాజికవేత్త డాక్టర్ డి.నాగన్న, ఎస్పై పి.తిరుపాల్లు, జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ ఎస్ ఆర్.గోపాల్, డీవీఎంసీ మెంబర్ లింగాల.నాగరాజు, సమతా సైనిక దళ్ జిల్లా కార్యదర్శి సగినాల. సురేష్, తదితర ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తాను చిన్ననాటి నుంచి ఈ సమాజంలో ఎదుర్కొన్న కుల వివక్షతకు, అస్పృశ్యతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. అంబేద్కర్ ప్రపంచంలో అనేక విశ్వవిద్యాలయాలలో చదువుకొని ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ ప్రజలందరికీ అమోదయోగ్యమైన అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని,గొప్పదనాన్ని ప్రతిబింబించేలా ప్రపంచం గర్వించదగిన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన నిర్వహించిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా శ్రీకాంత్, గోవిందు, మాల మహానాడు నాయకులు నల్లమల అబ్రహం, దేవ భక్తుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు వాడాల ప్రభాకర్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు బుల్లెద్దుల.మోహన్, వేంపెంట రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, ఆదిరెడ్డి, శంకర్ రాములు నాయక్, రుద్రవరం సర్పంచ్ వి.రామస్వామి, తుమ్మలూరు సర్పంచ్ వి.వరప్రసాద్, జూటూరు నాయకులు నాయిని మధు, నాయిని ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల దిశగా ముందడుగు

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పిలుపు




**దేవనకొండ ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

దేవనకొండ మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ పూలమాల వేసి గౌరవాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బొజ్జమ్మ మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.సమసమాజ స్వప్నికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాతగా బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన దారిలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ ఉచ్చిరప్ప, మధ్యనమయ్య, కాకర్ల శాంతికుమార్, వెంకటేష్ నాయుడు, ముత్యాల రాముడు, శివప్ప, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## : దేవనకొండ సీఐ వేణుగోపాల్

**దేవనకొండ ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**




రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవనకొండ సీఐ వేణుగోపాల్ అన్నారు.

ప్రజల నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని చెప్పారు.ఓవర్ స్పీడ్ కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.వేగ నియంత్రణ ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.యువత ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని అన్నారు.తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్‌లను పాటించాలని తెలిపారు.రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు.అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్డు దాటాలని సూచించారు.రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.పాఠశాలలు, కాలేజీలలో అవగాహన పెంచుతున్నామని చెప్పారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తిస్తే ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.జీవితం అమూల్యమని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.చిన్న తప్పిదం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని హెచ్చరించారు.వాహనాల సరిగా నిర్వహణ కూడా అవసరమని తెలిపారు.రోడ్లపై శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత అన్నారు.

ట్రాఫిక్ నియమాలు ప్రజల రక్షణ కోసమే ఉన్నాయని చెప్పారు.పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.నియమాలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో ప్రమాదాలను తగ్గించగలమన్నారు.సమాజంలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు కావాలని సూచించారు.

రోడ్డు భద్రతను అందరూ కలిసి కాపాడాలని సీఐ వేణుగోపాల్ పిలుపునిచ్చారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**దేవనకొండ ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**




డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారి 135 వ జయంతి కార్యక్రమం దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగినది. అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు ఈ. విజయభాస్కర్ గౌడ్ టీడీపీ దేవనకొండ మండల కన్వీనర్,బి. సరోజ ఆలూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, ఎ. ఉచ్చీరప్ప విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, పి. రఘునాథ్ ఎఫ్. ఆర్. స్కూల్స్ కరెస్పాండంట్ మాట్లాడుతూ నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ సమాజ నిర్మాణానికి ముందుకు సాగాలని కోరారు.అంబేద్కర్ గారి పూర్తి పేరు భీమ్‌రావ్ రామ్జీ అంబేద్కర్ అని వీరు 1891 ఏప్రిల్ 14 జన్మించారు. తల్లి పేరు భీమాబాయి, తండ్రి పేరు రాంజి మాలోజీ, ఈ యన 14వ సంతానము. మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా అంటవాడ గ్రామము.వీరు భారతదేశ చరిత్రలో అత్యంత గొప్ప నాయకుల్లో ఒకరు. వీరు రాజ్యాంగ నిర్మాణానికి ఎంతో కృషి చేశాడు, వారు చేసిన ఈ కృషిని గుర్తించి ఆయనను "భారత రాజ్యాంగ నిర్మాత"గా కూడ పిలుస్తారు అని అన్నారు. చిన్ననాటి నుండి ఎన్నో అవమానాలను భరిస్తూ విద్యాభ్యాసము చేసి గొప్ప మేధావిగా తయారయ్యారని అన్నారు.ఆయనకు ఎకానమిక్స్, లా, పాలిటిక్స్‌లో గొప్ప పట్టు ఉంది అని అంబేద్కర్ గారు దళితుల హక్కుల కోసం పోరాడారని, అంటరానితనం"ను తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు, ఆయన మానవ సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారని,ఆయన భారత రాజ్యాంగం యొక్క డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించి రాజ్యాంగంలో సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలు ప్రతిబింబించేలా కృషి చేశారన్నారు.వీరి నినాదం "విద్య ఐక్యత క్రమశిక్షణ " "వినయం శీలం లేని విద్యావంతులు మృగం కంటే ప్రమాదం" నేటి యువత కూడా ఎన్ని ఆటంకాలు వచ్చినా వాటిని ఎదిరించి విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తయా రుకావాలని కోరారు.ఈయన మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసారు. 1990 ఏప్రిల్ 14 న భారత రత్న అవార్డు మరణానంతరం పొందడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఆకుల భీమేష్, మల్లికార్జున గౌడ్, తేజ, బాలు, బ్రహ్మయ్య, పరమేష్, వీరేష్, కృష్ణ, రాజు, రాము మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఒండుట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



గడివేముల మండలంలోని ఒండుట్ల గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో, వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి.సత్యనారాయణ, మద్దిలేటి, గోరంట్ల, మారెళ్ళ కిట్టు, నాగేష్ కుటుంబాలు మంగళవారం రోజు అధికారికంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తూ, పార్టీలో వారికి సముచిత గౌరవం లభిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ చేరికలతో ఒండుట్ల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలు నాయక్, అనిల్ కుమార్ రెడ్డి, రామలింగేశ్వర్ రెడ్డి ,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

## మాలపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**మంత్రాలయం, ఏప్రిల్, 14,(రిపబ్లిక్ న్యూస్ )**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి రాసిన రాజ్యాంగం ఎంతో విలువైనది అని మాదిగ ఉద్యోగస్తులు సంఘం నాయకులు,దళిత రచయితలు సంఘం ఉపాధ్యక్షులు లెక్చలర్ రంగస్వామి,యం ఆర్ పి యస్ మంత్రాలయం నియోజకవర్గం కో ఇన్ చార్జి ముగతి ప్రతాప్, నియోజకవర్గం కన్వీనర్ బెళగల్ సల్మాన్ రాజు అన్నారు. మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ , మాజీ సర్పంచ్ సీతారామిరెడ్డి, చావిడి జయరాం, నరసింహులు తదితరులు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు కోనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గార్లదిన్నెలో 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 14,(రిపబ్లిక్ న్యూస్ ):**



అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా పిఆర్ఎస్వై ఎఫ్ ,ఆర్పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిఆర్ఎస్వైఎఫ్ రాష్ట్ర నాయకులు ఆర్పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతగానో కృషి చేసినటువంటి వ్యక్తి అని ఆయన చిన్న వయసులోనే అంటరానితనాన్ని కళ్ళ ద్వారా చూసి తాను స్వయంగా అనుభవించినటువంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల పైన ఎలాంటి దాడులు జరుగుతున్నాయో ఆ కాలంలోనే ఆయన చూసి వీటిని రూపుమాపాలంటే కచ్చితంగా విద్యతోటే సాధ్యమని ఆయన ఆరోజు కంకణం కట్టుకొని చదివి మనకోసం రాజ్యాంగాన్ని రాసినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అదేవిధంగా స్త్రీలకు కూడా ఓటు హక్కును కల్పించాలని మొట్టమొదటిగా ఆ నినాదాన్ని ఎత్తుకున్నటువంటి వ్యక్తి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనిఅన్నారు మరియు ఇలా భారతదేశానికి అంటరాని కులాల నుండి వచ్చినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవ చేయడం ఎంతో సంతోషకరమైనటువంటి విషయమని అలాంటి మహానుభావుడు జయంతి ఈరోజు మనము ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే సమాజంలో తలెత్తుకొని బతుకుతున్నాం అంటే ఆయన పెట్టినటువంటి బిక్షేనని వారు స్పష్టం ఈ కార్యక్రమంలో గార్లదిన్నె గ్రామ ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

# హక్కులకై పోరాడుదాం..

## లౌకికవాదాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు నివాళి... - వ్యవసాయ కార్మిక సంఘం.. జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్....

**దేవనకొండ ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం అదేవిధంగా ఈ దేశంలో లౌకికవాదాన్ని రక్షించుకోవడమే నేటితరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ పేర్కొన్నారు

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) మండల అధ్యక్షులు వై మహేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి కృషి చేయడమే ఆయన ఆశయ సాధన కృషి చేసిన వారం అవుతావని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.తన జీవితంలో అనేక అవమానాలను ఎదుర్కొని ఉన్నత విద్యలను అభ్యసించి, అనేక మందిని కూడగట్టి పలు పోరాటాలు,



తిరుబాట్లు చేశారన్నారు. చివరకు రాజ్యాంగాన్ని కూడా ఒక సాధనంగా చేసుకుని ఈ సామాజిక ఆర్థిక అసమానతలు నిర్మూలించి, ఉత్తమ సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో పని చేశారన్నారన్నారు. స్త్రీల విముక్తి కోసం అంబేద్కర్ 1922లోనే మొట్టమొదటి మహిళా సంఘాన్ని స్థాపించి తన భార్య రమాబాయిని అందులో క్రియాశీలక భాగస్వామిని చేశారు. సమాజంలో, కుటుంబాలలో స్త్రీలు మోస్తున్న బాధ్యతల బరువుతోపాటు వారు ఎదుర్కొన్న వివక్షను ఆయన రచనలలో ఎత్తి చూపారనీ. స్త్రీల దుస్థితికి కారణమైన మనుస్మృతి తగులబెట్టారని అన్నారు. అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అని పేర్కొన్నారు. తొలి న్యాయశాఖ మంత్రిగా సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. కార్మికులకు 8 గంటలు పనిదినం ఉండాలని కృషి చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం, భారత ఫ్యాక్టరీల చట్టం ద్వారా పనిచేసే స్థలాలలో నిర్దిష్టమైన నియమ నిబంధనలు, జవాబుదారీతనం ఉండేలా చేశారనీ కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం, కార్మిక సంఘాలను రిజిస్టర్ చెయ్యాలని ప్రతిపాదించడం వంటి ఎన్నో సదుపాయాలు కోసం కృషి చేశారనీ పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యూసుఫ్ భాష వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వీరేంద్ర నాయుడు డివైఎఫ్ఐ నాయకులు పెద్దయ్య ప్రజా సంఘాల నాయకులు సుంకన్న, ఈరప్ప, కౌలుట్ల, రామాంజనేయులు, రవి కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 14,(రిపబ్లిక్ న్యూస్ ):**

ఎమ్మిగనూరు ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మరియు మండల అధ్యక్షుడు మల్లెపోగు ఏసురాజు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా న్యూ ఎస్సీ కాలనీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ర్యాలీగా వెళ్లి ఆయనకు పూలదండలు వేసి ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాట్లాడుతూ (1891–1956) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ న్యాయవాది, సంఘ సంస్కర్త మరియు ఆర్థికవేత్త. మహర్ కులంలో జన్మించి తీవ్ర కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన, అసాధారణ మేధస్సుతో ఉన్నత విద్యనభ్యసించి, దళితులు, మహిళలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. జననం: ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని 'మహు' లో రాంజీ మాలోజీ సక్పాల్ మరియు భీమాబాయ్ దంపతులకు 14వ సంతానంగా జన్మించారు.

విద్యాభ్యాసం: చిన్నతనంలో కుల వివక్ష కారణంగా పాఠశాలలో వెనుక కూర్చోవాల్సి వచ్చినా, దృఢ



సంకల్పంతో చదువుకున్నారు. బరోడా మహారాజు సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్లు పొందారు ఆయనను చిన్నతనంలోనే విద్యాభ్యాసం కొనసాగించేటప్పటికీ అంటరానితనాన్ని కొనసాగించిన ఈ అంటరాని అంటరానితనాన్ని కొల్లగొట్టి నా జాతి విద్యతో అభివృద్ధి చెందాలని నా జాతికి విద్యాభ్యాసం లో ఇలాంటి అవమానాలు జరగకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల అధ్యక్షుడు దుగ్గెన్న, పుట్టపాశం రాజు, గంగవరం సంజయ్ ,సుమల రమేష్, సుమల సురేష్, చిన్నమాదు పెద్ద మరి వీడు పురుషోత్తం, సుమల అంద్రెష్, తగరం దివాకర్, ఏబేలు,o సుమాల వినోద్,బాలస్వామి, యేసయ్య, బాలస్వామి, పెద్ద



బాలస్వామి అంతోని, జయరాజు, రాయప్ప, థామస్ మరియు ,రాజు,మల్కాపురం చార్లెస్, జాన్,నాగలాపురం రాజు,కల్లుకుంట గోవిందమ్మా, శాంతమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలా డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**మంత్రాలయం, ఏప్రిల్, 14,(రిపబ్లిక్ న్యూస్ )**

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం టౌన్ నందు అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం జన జాతర తలపించే విధంగా మంత్రాలయం టౌన్ ఎస్సీ కాలనీ నుండి పంచాయితీ ఆఫీస్ వరకు వయా రాఘవేంద్ర సర్కిల్ అంబేద్కర్ విగ్రహం అనంతరం సభ దగ్గరికి 3 వేల మందితో ర్యాలీగా నృత్యాలు,డప్పులతో ఆనంద కేరింతలతో రావడం కర్నూలు జిల్లాకే ఆదర్శంలి బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి స్ఫూర్తిదాయకం ఆయన స్ఫూర్తితోనే దేశ వ్యవస్థ నడుస్తుంది అటువంటి మహనీయుడు జయంతి వేడుకలు ఇంత ఘనంగా చేయడం మరువలేనిదని నాయకులు మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి వైఎస్ఆర్పిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి,



మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, వైఎస్ఆర్పిపి మంత్రాలయం మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి వైఎస్ఆర్పిపి మంత్రాలయం మండల ఇన్చార్జి విశ్వనాథరెడ్డి,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరి,జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న, మంత్రాలయం మండల దళిత సీనియర్ నాయకుడు బూదురు మీనుగా జక్కయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం జై భీమ్



ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం కమిటీ మంత్రాలయం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు ఏబు,కయోను,ప్రభుదాసు, దేవదాసు,రాజు,విద్యార్థి సంఘ నాయకుల రాజు సభాధ్యక్షులు మద్రి అశోక్,కెవిపిఎస్ నాయకులు అనిల్ బిఎస్ఎస్ నాయకులు అమరేష్ ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నేపాల్, వరదరాజులు శివ రాఘవేంద్ర మద్రి మరియప్ప, ఎరుకలు వీరేష్ మంత్రాలయం నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న నాయకులు, మంత్రాలయం టౌన్ అంబేద్కర్ యూత్ నాయకులు మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవుకు గ్రామంలో చెన్నకేశవ స్వామి ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**అవుకు ఏప్రిల్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లా అవుకు గ్రామంలో రాబోయే శ్రీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల ఏర్పాట్లపై పోలీసులు, గ్రామ పెద్దలు కలిసి సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 29 నుంచి మే 6 వరకు జరగనున్న ఈ ఉత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా బనగానపల్లె సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై అశోక్ గ్రామ ప్రజలతో కలిసి ఉత్సవాలు జరిగే ప్రదేశాలను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

అలాగే ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.భక్తులందరూ నియమాలను పాటిస్తూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రైతులను నట్టేట ముంచుతున్న మెగా కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## రైతుల భూములలో కరెంటు తీగలు లాగాలంటే ఒక్క మీటర్ కు 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

## -లేదంటే మెగా కంపెనీ వారు లాగుతున్న కరెంటు వైర్ల పనులను అడ్డుకుంటాం -ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ



**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం రోజున ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామ పొలిమేరలో జరుగుతున్న కరెంటు పనుల వద్ద రైతులతో కలిసి నిరసన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు షాజహాన్ శ్రీధర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుధాకర్ రైతు సంఘం నాయకులు మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ ఓర్వకల్ మండలంలో భారీ పరిశ్రమలు రావడంతో మరియు పక్కనే రిలయన్స్ కంపెనీ కూల్ డ్రింక్స్ పరిశ్రమ ఉండడంతో ఒక ఎకరా 50 నుండి కోటి రూపాయల దాకా రేటు పలుకుతుందని అలాంటిది మెగా కంపెనీ వారు నాగలూటి నుండి గ్రీన్కో పరిశ్రమ వరకు హై టెంపర్ కరెంటు లైన్ వేస్తున్నారని ఈ ప్రాజెక్టు తిప్పాయపల్లె శకునాల గుట్టపాడు రైతుల పొలాల్లో నిర్మిస్తున్నారని దీనివల్ల రైతుల భూములు అమాంతం 5–10 లక్షలకు పడిపోయిందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మెగా కంపెనీ వారు రైతులతో ఎటువంటి అనుమతి లేకుండా వారిని సంప్రదించకుండా వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారం చెల్లించకుండా పనులను ప్రారంభించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు రైతుల భూముల్లో భారీ తీగలు పోవడంతో వాటి కింద భూమిలో బోరు వేయడానికి లేదు చెట్లు పెంచడానికి లేదు ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి లేదు అలాంటప్పుడు రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించకుండా ఎలా వేస్తారని విమర్శించారు జిల్లాలో ఉన్న ఉన్నతాధికారులు ఏమాత్రం స్పందించకుండా రైతులకు న్యాయం చేయకుండా ఉండడం సిగ్గుచేటైన విషయమని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి మెగా కంపెనీ వారితో చర్చించి రైతులకు ఒక్క మీటరుకు 20 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి తీగలను లాగాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తీగలను లాగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు సుంకిరెడ్డి హరినాథ్ రెడ్డి సుఖేందర్ రెడ్డి చిన్న సుంకన్న అక్బర్ బాషా సుధాకర్ సంజీవరెడ్డి జయచంద్రారెడ్డి వెంకట్రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఆవుకు పోలీస్ స్టేషన్ సిబ్బందికి వాటర్ బాటిల్స్ ,క్యాప్స్‌పంపిణీ

**అవుకు ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల జిల్లా ఆవుకు గ్రామంలోని పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి బనగానపల్లె సీఐ మంజునాథరెడ్డి, ఆవుకు ఎస్సై జి. అశోక్ కలిసి వాటర్ బాటిల్స్ మరియు క్యాప్స్‌ను పంపిణీ చేశారు.ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్యూటీ నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై అశోక్ సిబ్బందికి సూచించారు.ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగినంత నీరు తాగడం, తలపై క్యాప్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని వారు తెలిపారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 15 ఏప్రిల్ 2026


## చిప్పగిరి లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

### టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి



**చిప్పగిరి, ఏప్రిల్ ,14,( రిపబ్లిక్ న్యూస్)** అంబేద్కర్ అందరివాడు అంబేద్కర్ రాజ్యాంగం తో అందరికీ న్యాయం జరుగుతుంది ఇలాంటి మహానుభావుని జయంతి ని జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా జడ్పిటిసి ల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు, ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి హాజరై అంబేద్కర్ కు నేరుగా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం తో బడుగు బలహీన వర్గాలతో పాటు మహిళలకు రాజ్యాంగ హక్కుల సాధనకై రిజర్వేషన్లు ఈరోజు సహాయపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే న్యాయం జరిగేది కాదన్నారు. ప్రతి ఒక్కరూ మంచి చదువులు చదువుకొని అంబేద్కర్ బాటలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎస్సై సి. వెంకట నరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు, హరి నాయుడు, మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, మాజీ మండల కన్వీనర్ వలి ,పంచాయతీ సెక్రెటరీ బాలన్న, సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు, మాజీ ఎంపిటిసి వైకుంఠం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నగరడోన లో వైభవంగా అంబేద్కర్ జయంతి




**చిప్పగిరి, ఏప్రిల్ ,14,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో మంగళవారం 135 వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి యువసేన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, యువసేన అన్నదాత కార్యక్రమం నిర్వహించారు, అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ నగరడోన యువసేన, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోమయాజులు పల్లె సచివాలయంలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలము సోమయంజులపల్లె గ్రామ సచివాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమములో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు VRO గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు సచివాలయము సిబ్బంది పాల్గొన్నారు

## దేవనకొండలో శుభ్రత చర్యలు వేగవంతం

### -చెత్త మట్టిదిబ్బల తొలగింపు




**దేవనకొండ ఏప్రిల్ 14( ప్రజా పబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శుభ్రత కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. డిప్యూటీ ఎంపీడీవో రాముడు ఆధ్వర్యంలో దేవనకొండ ఆర్ఎంబీ రోడ్డు పక్కన పేరుకుపోయిన పెద్ద మట్టిదిబ్బలు మరియు చెత్తాచెదారం జేసీపీ సహాయంతో పూర్తిగా తొలగించారు.పొదుపు లక్ష్మీ భవనం పరిసరాల వరకు ఈ శుభ్రపరిచే పనులు నిర్వహించబడగా, స్థానిక ప్రజలు ఈ చర్యలను అభినందించారు. అదేవిధంగా సంత మార్కెట్ ప్రాంతంలో కూడా ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగించి శుభ్రతను నెలకొల్పారు.
దేవనకొండ మండల ఎంపీడీవో ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా సాగుతోంది. ఈ శుభ్రత చర్యలతో రహదారుల అందం మెరుగుపడటంతో పాటు, దుర్వాసనలు మరియు వ్యాధుల ప్రమాదం కూడా తగ్గే అవకాశం ఉంది. గ్రామ ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరుతున్నారు.

## సిరిపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



**హత్నూర :14 ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్)**
హత్నూర మండలం సిరిపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ని ఘనంగా జరిపారు సిరిపురం గ్రామ ప్రజలు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకత్వంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు మత కులాలకు అతీతంగా ఆ మహనీయుని ఉత్సవాల్లో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హత్నూర మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి మరియు సిరిపురం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ మల్లేశం వార్డ్ మెంబర్లు మరియు దేవుని గుట్ట తాండ సర్పంచ్ మధు తెల్ల రాళ్ల తండా ఉపసర్పంచ్ నాము అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు బి శేఖర్ ఉపాధ్యక్షులు ఎం దాసు కే నవీన్ వీరి ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు




# బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిఎస్ నెట్టికంటయ్య -మాల మహానాడు యువ నాయకుడు కే.చిరంజీవి




**చిప్పగిరి, ఏప్రిల్, 14,( రిపబ్లిక్ న్యూస్)**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశా కిరణం అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిఎస్ నెట్టికంటయ్య మాదిగ పేర్కొన్నారు. అంబేద్జయంతి135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చిప్పగిరి ఎస్సీ కాలనీ నుండి అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో, యువత, మహిళలు, విద్యార్థులు, తదితర నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎస్సీ కాలనీ నుండి బస్టాండ్ 4 రోడ్ల కూడలి వరకు బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు జిఎస్ నెట్టికంటయ్య మాట్లాడుతూ బడుగుల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్ల ఈరోజు అనేక రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనం, ఎన్నో అవమానాలకు, గురై విద్యను అభ్యసించి విద్యలో ప్రవీణుడై రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మహానుభావుడు దేశంలో ఎవరని అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. మాల మహానాడు యువ నాయకుడు కే. చిరంజీవి మాట్లాడుతూ దళిత జాతిలో అణగారిన జాతిలో అంబేద్కర్ మణిరత్నం దేశ చరిత్రలో శాశ్వతంగా లిఖించబడి ఎన్నో ఎంతోమంది జీవితాలకు పునాదులను వేసిందన్నారు. ఇలాంటి మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రాజకీయ పార్టీల కచ్చితంగా పెద్ద ఎత్తున జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, డీలర్ రామయ్య, పెద్దన్న గారి నారాయణస్వామి, ,వీఆర్వో గోవిందప్ప,గుడ్డి సుంకన్న గారి లక్ష్మీనారాయణ,వేపమానం మల్లయ్య, కోనాపురం మనోహర్, నాగార్జున, గుడ్డి సుంకన్న గారి రాజు, క్లింటన్, దేవరెంటి లాజర్, తపిటి ఆంజనేయులు, పాపన్న, మల్లేష్, రత్నకుమార్, వెంకటేష్, మాన కింద లక్ష్మన్న, దాసరి సురేష్, వేపమాను కిల్లర్, తో పాటు మహిళలు విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**బండి ఆత్మకూరు ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):**
బి భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా జరిగింది. మంగళవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ గ్రామాల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ మన్నే జ్ఞాన భరణం గ్రామస్తులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడిన గొప్ప పోరాట యోధుడని ఆయన కొనియాడారు. భక్తి భావం ఉత్సాహంతో జరిగిన ఈ వేడుకలో గ్రామస్తులు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు అంబేద్కరిస్టులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సాధికారతే సాధనంగా విద్యపై డాక్టర్ అంబేద్కర్ యొక్క ప్రాధాన్యతను ప్రతి బింబిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవితం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మన్నే జ్ఞానభరణంను సిపిఎం నాయకులు రత్నమయ్య, డేవిడ్, రాజులు పూల మాలలు వేసి శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగున ఉన్న విద్యార్థుల విద్యా విజయాలను గుర్తించి ప్రోత్సహించడం కోసం డా.బి.ఆర్ అంబేద్కర్ ఎంపవర్మెంట్ సొసైటీ ఈచొరవ తీసుకోవడం సంతోషకరమన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం పాటుపడిన గొప్ప మహనీయుడన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించిన అగ్రగామి నాయకుడనీ వారు కొనియాడారు. భారతీయ సమాజానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. ఏ.కోడూరు గ్రామంలో ప్రతీ యేట డాక్టర్. బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి మిఠాయిలు పంచి, ఈ సందర్భంగా ఆత్మీయతను చాటారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు నాగరాజు, మనోహర్,గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బస్టాండ్ ప్రాంతంలో కుక్కల హల్ చల్

### విచ్చలవిడి సంచారం - కుక్క కాటుకు పదే పదే గురి అవుతున్న చిన్న పిల్లలు



**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల నగర మునిసిపల్ కమీషనర్ సార్ వారికి నా సవినయ విజ్ఞప్తి - వీధి కుక్కలను నిర్మానుష్యమైన ప్రాంతాలకు తరలించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి!
ఈ మధ్య కాలంలో కొత్త బస్టాండ్ ప్రాంతంలో వీధి కుక్కలు అడ్డు,అదుపు లేకుండా హల్ చల్ చేస్తూ విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో చిన్న పిల్లలు ఎక్కువగా కుక్కకాటు బారినపడుతూ వారంతా తీవ్ర ఆందోళనకు గురిఅవుతున్నారు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.ముఖ్యంగా రెండు రోజుల క్రితంకొత్త బస్టాండ్ ప్రాంతంలో ఒక అమ్మాయి కుక్క కాటుకు గురిఅవ్వడంతో ఈ ప్రాంతవాసులు ఈ కుక్కల దాటికి బేంబేలెత్తిపోతున్నారు అనే మాట అక్షర సత్యం.అసలే కుక్కకాటు వల్ల,కుక్కలు కరవడం వల్ల పొరపాటున,దురదృష్టవ శాత్తు కరిచిన పిల్లలకు రేబిస్ వైరస్ సోకితే వ్యాక్సిన్ల కొరత ప్రభుత్వ ఆసుపత్రుల్లో తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పదుల సంఖ్యలో పురవీధుల వెంట సంచరిస్తున్నా కుక్కల మూలాన ఒక్కొక్కసారి కరిపించుకున్న వారికి ప్రాణహాని సైతం ఉంటుంది అనే మాట అక్షర సత్యం.ఓ బాధ్యత గల కొత్త బస్టాండ్ వాసిగా,పౌరునిగా నేను బేతంచెర్ల నగర మునిసిపాలిటి కమీషనర్ కి నేను చేసే సవినయ విజ్ఞప్తి ఏమంటే,తక్షణమే ఓ యుద్ధప్రాతిపదికన ఈ కుక్కలను నిర్మానుష ప్రాంతాలకు తరలించి కొత్త బస్టాండ్ ప్రాంతవాసులకు ఈ కుక్కల బెడద నుంచి ఉపశమనం కలిగించాల్సిన బాధ్యత మీ భుజస్కంధాలపై ఎంతైనా వుంది.
ఏదిఏమైన కొత్త బస్టాండ్ ప్రాంత ప్రజలు సైతం ఈ కుక్కల నియంత్రణ,ఏరిపారే విషయంలో కేవలం ఒక్క నగర పంచాయితీ వారిమీదనే ఆధారపడకుండా ఈ కుక్కలబెడద నిర్మూలనకు ఏదో ఒక తరుణోపాయం ఆలోచించాలి.మనస్సు ఉంటే మార్గం ఉంటుంది అని మన పెద్దలు సెలవు ఇచ్చినట్లు ఒక భగీరథ ప్రయత్నం మనమంతా చేసి తీరాలి.అంతేకాదు చిన్నపిల్లల తల్లిదండ్రులు సైతం చిన్న పిల్లలను ఇంటి నుండి ఒంటరిగా బయటకు పంపకుండా వారి వెంట ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలి.ఎందుకంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ముందు జాగ్రత్తగా వాటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.అయితే బేతంచెర్ల నగర మున్సిపాలిటీ వారు సైతం వీదుల్లో విచ్చలవిడిగా సంచరిస్తూన్న కుక్కలను బొత్తిగా పట్టించుకోకుండా వాటి మా నాన వాటిని గాలికి వదిలేస్తే కొత్త బస్టాండ్ లో చిన్న పిల్లల రక్షణ అనేది ఓ గగన కుసుమంగా మారడం తథ్యం.ఏమైనా ' అలస్యం అమృతం విషం ' అనే నానుడిని మన పెద్దలు తరచుగా ఉచ్చరిస్తూ వుంటారు కదా ఆ తరహాలో బేతంచెర్ల నగర మునిసిపాలిటీ కమీషనర్ సార్ కొత్త బస్టాండ్ ప్రాంత ప్రజల విజ్ఞప్తిని ఓ మానవతా హృదయంతో ఆలోచించి సత్వరమే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ కుక్కల సమూహాన్ని ఏరిపారేసేలా,జల్లెడ పట్టేలా చేసి వాటి నుండి కొత్త బస్టాండ్ ప్రాంత ప్రజలకు చాలా పూర్తి స్థాయిలో ఉపశమనం కలిగేటట్లు చేస్తే ఈ ప్రాంతవాసులు ఎంతో హర్షిస్తారు.కుక్కలు బాబోయ్ కుక్కలు!అదమరిస్తే మన విలువైన ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోవడం తథ్యం! తస్మాత్ జాగ్రత్త! పిల్లలు పెద్దలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు

## విశ్వజనీన జీవన శిల్పి డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

### జై భీమ్ నినాదం జీవన విధానంగా అవలంబించాలి: సి. మహేష్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక రాజ్ విహార్ సెంటర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక సజీవ ప్రభాతం, సాంస్కృతిక రాజకీయ దార్శనికుడు అని కొనియాడారు. ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన మహాజ్ఞాని అని పేర్కొన్నారు. ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా ప్రపంచ గమనాన్ని ప్రభావితం చేసిన గొప్ప తత్వవేత్త అని అన్నారు.
అంబేద్కర్‌ను మరో బుద్ధుడు, బోధిసత్వుడిగా అభివర్ణించిన ఆయన, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను భారతదేశానికి పరిచయం చేసిన మహనీయుడిగా పేర్కొన్నారు. కుల, మత నియంతృత్వాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన యోధుడిగా ఆయనను స్మరించుకున్నారు.
'జై భీమ్' అనేది కేవలం నినాదం మాత్రమే కాకుండా, శక్తితో ముందుకు సాగడం, స్వచ్ఛమైన జీవితం గడపడం, సంపదను సృష్టించడం అనే జీవన విధానమని అన్నారు.
ప్రస్తుతం రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపాలు, దళితుల ప్రతిభపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని తెలిపారు.
డిలిమిటేషన్ పేరుతో దక్షిణ భారత రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధుల స్థానాలను తగ్గించే ప్రయత్నాలు అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధమని విమర్శించారు. బహుజన రాజ్యాధికారాన్ని కుల నిర్మూలన సిద్ధాంతంతో సాధించడం ద్వారా అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎం. బిసన్న, సి. కుమార్, కోటమ్మ, నల్లన్న కుమార్ రాజా, రవి, బి. రాముడు, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక వైద్య సేవలే లక్ష్యం : మంత్రి టి.జి. భరత్ గుప్తా

## కర్నూలు మెడికల్ కాలేజీలో రూ.66 లక్షలతో వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనం ప్రారంభం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
ప్రజలకు ఆధునిక, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీలో అత్యాధునిక సదుపాయాలతో రూ.66 లక్షల వ్యయంతో నిర్మించిన వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ల్యాబ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమవుతోందని తెలిపారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రి ఇప్పటికే నాణ్యమైన సేవలతో మంచి పేరు తెచ్చుకుందని, సిబ్బంది అంకితభావాన్ని అభినందించారు.

ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని, సి.ఎస్.ఆర్ నిధులతో వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదకర స్థితిలో ఉన్న 21 భవనాల స్లాబ్‌లను బలపరిచే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా మెడికల్ కాలేజీలో 70 సెంట్ల స్థలంలో రూ.50 కోట్ల వ్యయంతో ఆధునిక నాలెడ్జ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యా వసతులు కల్పించడం ద్వారా వైద్య రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమన్నారు.

### కర్నూలు ఆసుపత్రిని అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దుతాం ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ సేవలు అందిస్తున్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిగా గుర్తింపు పొందిందన్నారు. రోజూ వేలాది మంది రోగులు ఇక్కడికి రావడం ఆసుపత్రి ప్రాముఖ్యతను చాటుతుందని తెలిపారు.కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ఆరు నెలల్లోనే వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ నిర్మాణం పూర్తి చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ నిధులతో రూ.1.50 కోట్ల వ్యయంతో వెంటిలేటర్ సమస్యను పరిష్కరించామని చెప్పారు. నర్సింగ్ విద్యార్థుల కోసం ఎంపీ నిధులతో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, కర్నూలుతో పాటు పరిసర జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారని వెల్లడించారు. గతంలో నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్‌ను తిరిగి ప్రారంభించామని తెలిపారు.

### త్వరలో పూర్తి స్థాయిలో సేవలు :ల్యాబ్ ఇన్‌చార్జ్

ల్యాబ్ ఇన్‌చార్జ్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ ల్యాబ్‌ను పూర్తిగా స్టెరిలైజ్ చేసి, ఆధునిక పరికరాలు అమర్చిన తరువాత మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, జీజీహెచ్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ హరిచరణ్, డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్, సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ ప్రకాష్, శ్రీరాములు, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

## కర్నూలులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జాబ్ మేళా ఏర్పాటు -రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా పిలుపు









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పిలుపునిచ్చారు.

మంగళవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశం సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణలో ముందంజలో ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. యువత ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తేనే సమాజంలో గుర్తింపు పొందగలరన్నారు. కర్నూలు ఓర్వకల్లులో పరిశ్రమల అభివృద్ధి జరుగుతోందని, భవిష్యత్తులో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మౌర్య ఇన్‌లోని పర్నియా ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు వాక్-ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే సాధారణ ప్రజలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. సమాజంలో కుల వివక్షను నిర్మూలించడంలో ఆయన పాత్ర కీలకమని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో లోక్‌సభలో బిల్లు రానున్నదని పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అపారమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని చెప్పారు. కార్మిక హక్కులు, మహిళల సంక్షేమం, సమానత్వం వంటి అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు.జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఎదగవచ్చని, ముఖ్యంగా ఆడపిల్లల విద్యపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐలు మధుసుధన్ రావు, మన్సురుద్దీన్, నాగరాజారావు, మారుతి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ఆయాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం



**బనగానపల్లె ఏప్రిల్ 14 ( రిపబ్లిక్ న్యూస్)**
బనగానపల్లె మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడీ ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ నాగసుంకమ్మ తెలిపారు.అభ్యర్థినులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 01-07-2025 నాటికి వయస్సు 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితులై ఉండాలి మరియు స్థానిక నివాసితులు అయి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ జనావాస ప్రాంతాల్లో అంగన్వాడీ ఆయాల కోసం కనీస వయస్సు 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థినులు కూడా అర్హులు.

దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు స్వయంగా ధృవీకరించి **(Self Attestation)** జతచేసి సంబంధిత సీడీపీఓ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ తేదీ 14.04.2026 నుండి 23.04.2026 సాయంత్రం 5 గంటల వరకు, కార్యాలయ పనిదినాల్లో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు.ఇతర వివరాల కోసం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ నాగసుంకమ్మను సంప్రదించాలని సూచించారు.

# చౌడేపల్లి లో వైభవంగా అంబేద్కర్ జయంతి



చౌడేపల్లి, **ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి గతంలో కంటే వినడు లేనివిధంగా మండల వ్యాప్తంగా ప్రజలు సామాజిక వర్గ విభేదాలు లేకుండా ఒక వేదికపై జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. తొలుత అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ట్రాక్టర్ పై రంగురంగుల పుష్పాలతో మిలిమిట్ల గోలుపే విద్యుత్ దీపాలంకరణతో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి గొప్ప ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్లో మనోహరం అదేవిధంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు పట్టణంలో ప్రతి ఇంటి నుంచి అంబేద్కర్ పూజలు అందుకున్నాడు. మహిళల కోలాతలు డప్పుల కోలాహలంతో ప్రజా సంఘాలు దళితుల సంఘాలు మిళితమై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## లౌకికవాదాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడటమే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా. ఓర్వకల్లులో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అర్ ఎస్ పి. అర్వివఫ్ .పి ఎస్ యు ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. అనంతరం రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ.(అర్ ఎస్ పి ) జిల్లా అధ్యక్షులు అవుల ఆనంద్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర . ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఅర్ అంబేద్కర్ అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు.

అంబేద్కర్ గారి నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం నేడు దేశంలో ప్రమాదంలో పడిందని దీనినిపరిరక్షించుకోవటానికి సామాజిక వేత్తలు, ప్రజాతంత్ర వాదులు ఐక్యంగ ముందుకు రావాలని కోరారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా ఇష్టం వచ్చినట్టు మారుస్తున్నారు అని అన్నారు.దేశంలో కులాల మీద మతాల మీద జరుగుతున్న దాడిని తిప్పి కొట్టాలని, కుల నిర్మూలనకోసం పాటుపడాలని వారు కోరారు.ముఖ్యంగా కేంద్రం విభజన హామీలు అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు.ఓర్వకల్లు లో రైతులకు పుర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా అడ్డగోలుగా పరిశ్రమలు నిర్వహించడం చాలా దారుణమైన చర్య అని అన్నారు. విటిపైన త్వరలో విటిపైన ఒక కీలక ప్రకటన చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అజేయ్.అయ్యస్వామి.నాగయ్య.జయ ప్రకాష్ . ముని స్వామి.తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సురేష్



**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజునంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు.. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు మాజీ కార్పొరేటర్ లక్ష్మీ రెడ్డి, భీమశంకర్ రెడ్డి , అక్కిమీ హనుమంత రెడ్డి ,తిరుపాల్ ,ఉలిందకొండ రమణ రెడ్డి మరియు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుత్తి ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్ )**గుత్తి మండల పరిధిలోని ఊటకల్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధిక సంఖ్యలో ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమానత్వం సమాన హక్కులు కల్పించిన ఆయన ఆశలు అనుగుణంగా జీవించేవారిగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జై రాముడు. వినోద్. బొజ్జప్ప.రమేష్.సుధాకర్ రంగా తదితురులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసమే టీడీపీ పార్టీ నిర్మాణం జరిగింది :ఎంపీ బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసమే తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరిగిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి ఆయన పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు..అనంతరం అక్కడే నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు..ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించడం కోసం టీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో కృషి చేస్తోందన్నారు.నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఓ సామాన్య బీ.సీ సామాజిక వర్గానికి చెందిన తాను ఎంపీ గా ఉన్నానన్నారు..ఇక అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా- సింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు.**




**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765`DG రోడ్డు మరమ్మత్తులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి .ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అన్నా రు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన



అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు.
ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్



వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులకై పోరాడుదాం..

**లౌకికవాదాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి...**

**మల్లాపూర్ ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**



రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం అదేవిధంగా ఈ దేశంలో లౌకికవాదాన్ని రక్షించుకోవడమే నేటితరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళి అని రేగుంట గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బొల్లారపు వినోద్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు రేగుంట గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి కృషి చేస్తేనే ఆయన ఆశయ సాధనకు కృషి చేసిన వారమవుతావని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి, రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని, గ్రామ కార్యదర్శి వినీత మరియు అంబేద్కర్ సంఘ సభ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పుట్టినరోజు సందర్భంగా జయంతి వేడుకలు జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు నిర్మించినటువంటి భారత రాజ్యాంగాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి అదే విధంగా కులం,మతం తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కొందరి వాడు కాదు అందరివాడు ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆయన పెట్టిన భిక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ కృష్ణారెడ్డి,వైస్ చెర్మన్ సత్యనారాయణ (చిట్టిబాబు), జగన్మోహన్ రెడ్డి, గూడెం మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్, పట్లోళ్ల ప్రవీణ్, కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది అంబేద్కర్ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్ పలితాలలో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఉజ్మాని ఘనంగా సన్మానించిన వాయుపుత్ర యూత్ సభ్యులు



**మల్లాపూర్ ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్)**




మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన హాసన్-జుబేదా కూతురు రజాక్-సలీమా మనవరాలు కుమారి ఉజ్మా ఇంటర్ పలితాలలో బైపీసీ విభాగంలో రాష్ట్రంలో ప్రథమ ర్యాంక్ సాధించిన సందర్భంగా రేగుంట గ్రామ సర్పంచ్, తీట్ల లహరి రాజేష్, వాయుపుత్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా వాయుపుత్ర సభ్యులు మాట్లాడుతూ కుమారి ఉజ్మా కష్టపడి చదివి రాష్ట్రంలోనే మొదటి ర్యాంక్ సాధించడం రేగుంట గ్రామానికి గర్వకారణమని రేగుంట విద్యార్థులతో పాటు అనేక మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు..ఈ కార్యక్రమంలో..సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, కార్యదర్శి వినీత, వాయుపుత్ర యూత్ అధ్యక్షుడు బండారి వెంకటేష్, యూత్ సభ్యులు కొత్తపల్లి అశోక్, పొన్నం సంతోష్ , వేములవాడ దేవరాజం, బందెల నరేష్, వార్డ్ సభ్యులు, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి రోజు మద్యం షాపులు మూసివేయాలి

**ఆందోల్ ప్రతినిధి**
**ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




అక్టోబర్ 02 గాంధీ జయంతి సందర్భంగా మద్యం షాపులు మూసివేస్తారు మాంసం దుకాణాలు కూడా మూసివేస్తారు అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మద్యం షాపులు మూసివేయాలి ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా షాపులకు పర్మిషన్ ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిసారి ఇలానే జరిగితే షాపులపై దాడి చేస్తామని దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో గరుడ సేన యువజన సంఘం

**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను గరుడ సేన యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరుడ సేన యువజన సంఘం అధ్యక్షుడు జోగ్యల్ల రాజు మాట్లాడుతూ అంబేద్కర్ గారిని జయంతి రోజే కాకుండా ప్రతిరోజు ప్రతి విషయంలో గుర్తించుకోవాలి అన్నారు. అలాగే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. మన కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసాడు అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ప్రతిగడపకు ప్రతి గ్రామానికి ప్రతి పట్టణానికి వెళ్లి ఆయన చేసినటువంటి త్యాగాలను ఆ మహనీయుని గురించి ఎంత చెప్పినా తక్కువే ఎన్ని త్యాగాలు చేసిండో అందరికీ తెలియజేయాలనిఅని సూచించాడు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షుడు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి పోచయ్య, ప్రచార కార్యదర్శి దుర్గేష్, కుమార్, చింటూ, మహేష్,అరుణ్, నవీన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడుదాం - రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

**కేంద్ర బిజెపి ప్రభుత్వ మతోన్మాదా విధానాలను తరిమికొడదాం.**

**కార్మిక చట్టాలు రక్షణకై ఐక్యంగా పోరాడుదాం..**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు**



**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లి క్ న్యూస్ )**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ )ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం సాఫంతి భోజనాలు స్థానిక బాబా నగర్ లో నిర్వహించడంఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాదగిరి, శోభ, రమాదేవి మంజుల, వెంకటమ్మ నర్సింలు, సదానందం సునీత, లక్ష్మి ప్రియ, లక్ష్మణ్ వీరేశం, మల్లేశం, యాదగిరి, లక్ష్మీనారాయణ నర్సింలు, రాజేష్ నరసమ్మ నర్సింలు, రాజు , తదితరులు పాల్గొన్నారు

# డాకూరు గ్రామం ఫ్రెండ్స్ వి జ్ఞాన కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిది ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్టిగల్ల మోహన్ మాట్లాడుతూ
భారత రాజ్యాంగ రూపశిల్పి, నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తూ :అక్షర సూర్యుడు – బాబాసాహెబ్కటిక చీకటిని చీల్చుకుంటూ వచ్చిన జ్ఞానోదయం ఆయనకోట్లాది గొంతులకు లభించిన మహా వాక్యం ఆయనఅణచివేత సంకెళ్లను తెంచిన వజ్రాయుధం ఆయనసమసమాజ నిర్మాణానికి వేసిన బలమైన పునాది ఆయన..!వేల ఏళ్ల అంటరానితనంపై గర్జించిన సింహంఅక్షరమే ఆయుధంగా అజ్ఞానాన్ని తరిమిన మేధావికులమతాల వేళ్ళను పెకిలించిన విప్లవకారుడుభారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన ప్రజాస్వామ్య విధాత..!"చదువుకో, సంఘటించు, పోరాడు" అని పిలుపునిచ్చిఆత్మగౌరవ శిఖరాన నిలబెట్టిన మహా మనిషిమీరు రాసిన రాజ్యాంగం నేడు మాకు రక్షణ కవచంమీరు చూపిన మార్గం నిరంతరం మాకు మార్గదర్శకం..! ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# రాజన్న రవిశంకర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**అందోల్ ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



రాజన్న రవిశంకర్ గార్ల ఆధ్వర్యంలో నాందేడ్ టు హైదరాబాద్ హైవే పైన అల్మాయిపేట్ గ్రామం బస్ స్టాప్ పక్కన చల్లటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ యొక్క చలివేంద్రాన్ని గత 10 సంవత్సరాల నుంచి సమాజ సేవలో భిన్నంగా రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు ఎండలో ప్రయాణిస్తూ అలసిపోయే క్రమంలో చలివేంద్రం వద్ద ఆపి వాళ్ల యొక్క దహార్తిని తీర్చుకోవడానికి ఒక చలివేంద్రం ప్రయాణికులకు అందరికీ అందుబాటులో ఉంటుందని ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాల్లో రాజన్న రవిశంకర్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వీరు చేస్తున్నటువంటి ఇ యొక్క సేవ గుణాన్ని ప్రతి ప్రయాణికులు ఎండ తీవ్రతలు బాగా సమీపిస్తున్న సమయంలో ఈ యొక్క చల్లటి చలి వేంద్రము ఎంతో గొప్ప నిర్ణయం గా భావిస్తున్నారు ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న చలివేంద్రము ప్రయాణిస్తున్న ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడంతో ఎంత కష్టమైనా ఎంతో ఇష్టంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ చలివేంద్ర ఏర్పాటు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి చందంపేట మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సర్పంచ్ రమేష్ వార్డ్ మెంబర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుజన్ సమాజ్ పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ బయలుదేరడం జరిగింది



**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా కేంద్రం పరిధిలోని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాపురుషుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి పండగను జరుపుకోగా తధానంతరం తెలంగాణ రాష్ట్ర నాయకత్వమైన బహుజన్ సమాజ్ పార్టీ నిర్వహించబడుతున్న మహాపురుషుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను తేదీ 14-04-2026 మంగళవారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు స్థలము ఉప్పల్ ఇండోర్ స్టేడియం లో జరుగుతున్న మహనీయుని ఉత్సవాలకు మూడవ జోన్ లో భాగమైన మెదక్ జిల్లా నుండి మెదక్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ కమిటీ మరియు జిల్లా ప్రెసిడెంట్ నాగులూరి స్వామి దాస్ అధ్యక్షతన వయస్తూ మహనీయుని జయంతి ఉత్సవాలకు భారీ ఎత్తున మెదక్ నుండి ఉప్పల్ ఇండోర్ స్టేడియం కు బయలుదేరడం జరిగింది ఇందులో మాజీ మెదక్ డిస్టిక్ ప్రెసిడెంట్ డి సిద్ధిరాములు మెదక్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర శంకర్ మెదక్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గొల్లపల్లి సాయి గౌడ్ మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ అంగీల మహేష్ కుమార్ మెదక్ జిల్లా ట్రెజరర్ వై ఆనంద్ కుమార్ బామ్ సేఫ్ గంటాని శివకుమార్ కార్యకర్తలు ఆదిన్నితీష్ కుమార్ తదితరులున్నారు

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి





**నంద్యాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**

**సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ మార్గమే ఆదర్శం**

**అంబేద్కర్ జయంతిని ఐక్యంగా జరుపుకోవాలి**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తదితరులు ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతోత్సవ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఆల్ఫోన్స్, అన్ని సంఘాల నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగుస్వామి, దండు వీరయ్య, డివియంసి సభ్యులు నాగభూషణం, డా. బాలస్వామి, కె. చిన్న వెంకటస్వామి, బాలునాయక్, వెంకటసుబ్బయ్య, త్యాగరాజన్, చెన్నమ్మ, లక్ష్మీ, శ్రీనివాసులు, రామచంద్రుడు, సుధాకర్, బాబురావు,శ్రీరాములు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవకరమని తెలిపారు. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి నంద్యాలలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ భవనం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సందేశం విస్తృతంగా వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెలలో బాబూ జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే , భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ గారి స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిందని, ఆయన ప్రజల అభ్యున్నతి, దేశాభివృద్ధి, సమానత్వ సాధన కోసం చేసిన అపారమైన కృషి అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాలకన్నా ప్రజా సంక్షేమమే ముఖ్యమనే సిద్ధాంతంతో ఆయన జీవితం నడిచిందని కొనియాడారు. అంబేద్కర్ గారు చిన్నతనంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ, ఉన్నత విద్యను సాధించి గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తుచేస్తూ, నేటి యువత కూడా విద్యను ఆయుధంగా తీసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. లా, ఎకనామిక్స్, ఫిలాసఫీ, సోషియాలజీ వంటి అనేక రంగాల్లో ఆయన విశిష్ట పాండిత్యం కలిగిన మహనీయుడని, పుస్తకాలు మరియు పత్రికల ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఏడు అంబేద్కర్ గురుకులాలు, 38 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువుల పట్ల అంబేద్కర్ గారికి ఉన్న గౌరవం అపారమని, తన గురువు పేరునే తన పేరుగా పెట్టుకోవడం ద్వారా గురుభక్తిని చాటుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పి ఫోర్ కాన్సెప్ట్ ద్వారా పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించి అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. మనమందరం ఒకటిగా, టీమ్ స్పిరిట్‌తో పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలమని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఈ ప్రదేశాన్ని ప్రజలే స్వయంగా ఎంచుకోవడం ఆనందకరమని, మున్సిపల్ యంత్రాంగం సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణంపై మాట్లాడుతూ, ప్రస్తుత భవనం నాణ్యత తక్కువగా ఉండటంతో మరమ్మత్తులు చేపట్టామని, భవిష్యత్తులో పెద్ద సమావేశాలకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పీవీ నగర్‌లో కొంత భూమి అందుబాటులో ఉందని, ప్రజలు సూచించిన ప్రత్యామ్నాయ స్థలాలను రెవెన్యూ శాఖ ద్వారా పరిశీలించి, భూసేకరణ అనంతరం ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ అవసరాలను ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేయాలని సూచించారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, కమ్యూనిటీ అవసరాల కోసం ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వం ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, వివిధ సంఘాల నాయకులకు పంపిణీ చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యక్రమం సందర్భంగా మంత్రి, కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యవసరం

**భవన నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ అనుమతులు తప్పనిసరి -అగ్నిమాపక వారోత్సవాల ద్వారా భద్రతపై చైతన్యం**

**అప్రమత్తతతోనే ప్రాణఆస్తి నష్టం నివారణ -గృహాల్లో విద్యుత్, గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు అవసరం**

**మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్**

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని అగ్నిమాపక దళ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్, సహాయ ఫైర్ అధికారి రఘునాథ్, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి అండ్ ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ దృష్ట్యా అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించడం తో పాటు, పరికరాల సరైన వినియోగంపై శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో మాక్ డ్రిల్స్ మరియు అవగాహన ర్యాలీలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించాలన్నారు. "అగ్ని ప్రమాదాలను ముందుగానే నివారించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా నగరాల్లో నిర్మాణమవుతున్న భారీ భవనాలకు అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, భవనం చుట్టూ




ఫైర్ ఇంజన్ సులభంగా తిరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్లు) ఏర్పాటు చేయడం కూడా తప్పనిసరి అన్నారు. అదేవిధంగా టపాకాయల గోదాములు నిర్వహించే వారు చట్టబద్ధమైన లైసెన్సులు కలిగి ఉన్నారా అనే అంశాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలైన బండి ఆత్మకూరు, మహానంది, శ్రీశైలం ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "సురక్షిత పాఠశాలలు - సురక్షిత ఆసుపత్రులు - అగ్ని ప్రమాదాలపై అప్రమత్తమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంట్లో విద్యుత్ వైర్లింగ్, గ్యాస్ స్టవ్ వినియోగం, సిలిండర్ నిర్వహణ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, పిల్లలను అగ్గిపెట్టెలు, బాణసంచా వంటి ప్రమాదకర వస్తువుల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఇటీవల ఏసీలు, ఫ్రిజ్‌లు పేలిపోవడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. సిలిండర్ వినియోగం అనంతరం రెగ్యులేటర్‌ను తప్పనిసరిగా ఆపడం, పరికరాలను సమయానికి సర్వీస్ చేయించడం వంటి సాధారణ జాగ్రత్తలు ప్రాణాలను రక్షించగలవని తెలిపారు. గతంలో నంద్యాల రూరల్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన ప్రాణనష్టాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ అప్రమత్తత ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ చర్యలపై ప్రతినెల సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా ఉరుములు, పిడుగులు వంటి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. అంతకుముందు అగ్ని బాపక శాఖ సేఫ్టీ పరికరాలను మంత్రి, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# జనగణన 2027లో స్వీయ నమోదు

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆన్‌లైన్‌లో సులభంగా జనగణన నమోదు - కలెక్టర్ పిలుపు**

**సెల్ఫ్ ఏ న్యూమరేషన్ ద్వారా ఇంటి వద్దే జనగణన పూర్తి**

**ఖచ్చితమైన డేటాతో సంక్షేమ పథకాల అమలు సాధ్యం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 14 (రిపబ్లిక్ న్యూస్):** జనగణన 2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్-ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా రూపొందించిన అధికారిక వెబ్ సైట్ ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ముందుగా పోర్టల్‌లో నమోదు చేసుకుని, మొబైల్ నంబర్ ద్వారా ఓటిపి ధృవీకరణ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, విద్య, ఉపాధి వంటి అంశాలను సరిగా నమోదు చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక మొబైల్ నంబర్ మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నమోదు పూర్తయిన తరువాత రివ్యూ ఆప్షన్ ద్వారా వివరాలను ఒకసారి పరిశీలించి, ఫైనల్ సబ్మిట్ చేయాలని తెలిపారు. నమోదు పూర్తైన వెంటనే 11 అంకెల ప్రత్యేక ఎస్ ఈ ఐ డి జనరేట్ అవుతుందని, దానిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే, ప్రభుత్వ నియమించిన ఎన్యూమరేటర్లు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జనగణన ద్వారా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకు అవసరమైన ఖచ్చితమైన డేటా లభిస్తుందని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల పై పోలీసుల దాడి

**ఒకరు అరెస్టు, 3 కేజి 290 గ్రాములు గంజాయి రూ.400 నగదు స్వాధీనం**




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 14, (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్ళగడ్డ రూరల్ సర్కిల్ సిఐ రమణ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. ఈ క్రమంలో సిఐకి అందిన ముందస్తు సమాచారం మేరకు మంగళవారం ఆళ్ళగడ్డ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన కొండబోయిన నరసింహుడు అను వ్యక్తిని అరెస్టు చేసి సోదా చేయగా అతనివద్ద సుమారు 3 కేజీ 290 గ్రాముల గంజాయి, నగదు రూ.400/-లు స్వాధీనము చేసుకొననమైనది. సదరు ముద్దాయి బ్రహ్మంగారి మఠం నందు గుర్తు తెలియని సాధువు వద్ద నుండి గంజాయి విత్తనాలు తెచ్చుకొని ఎవ్వరికీ తెలియకుండా మిట్టపల్లె చెరువు దాటిన తర్వాత గల తన పొలం గట్టుమీద వేసి ఎవ్వరికీ అనుమానం రాకుండా రోజు పోయి వాటికి యూరియా, నీళ్ళు పడుతూ గంజాయి మొక్కలను పెంచుతూ సుమారు వారం రోజుల క్రితం గంజాయి మొక్కలు భాగా వేపుగా పెరిగాయని పొలం దగ్గరికి పోయి ఎవ్వరికి అనుమానం రాకుండా వాటిని పీక్కొని ఇంటికి తీసుకొని వచ్చి సదరు చెట్ల యొక్క ఆకులను తీసివేసి ఇంటి ఆవరణంలో ఎండబెట్టి, ఆ విధంగా తనవద్ద వున్న గంజాయిని సేవిస్తూ కొంత భాగం దేవాలయాల వద్దకు వచ్చి పోయే వారికి అమ్ముతుంటాడాని విచారణలో తెలిసింది. సదరు వ్యక్తిని పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

## కర్నూలులో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

# ఘనంగా నిర్వహణ - నాయకులకు సన్మానం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
బి. ఆర్. అంబేద్కర్ విశ్వ (ప్రపంచ) మేధావి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, అంబేద్కర్ సేవలను కొనియాడారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకుడిగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి గొప్పదని, దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని గుర్తుచేశారు.
కార్యక్రమానికి ముందు స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా లాయర్స్ బార్ కౌన్సిల్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బండారి చంద్రుడును కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్‌సి బజారన్న, ఓబీసీ సెల్ చైర్మన్ డి.వి. సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ. సూర్యప్రకాశ్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబా సాబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రామకుప్పం, ఏప్రిల్ 14రిపబ్లిక్ న్యూస్ :**
రామకుప్పం మండలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా ఈరోజు అంబేద్కర్ వాదులు, ఉద్యమ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో చేరుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను ప్రతిధ్వనించేలా గట్టిగా నినాదాలు చేశారు. టపాకాయలు కాలుస్తూ, పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పుట్టకపోయి ఉంటే ఈ దేశంలో దళితులు, బడుగు బలహీన వర్గాల జీవితం చీకట్లోనే మిగిలిపోయేది. ఆయన ఇచ్చిన రాజ్యాంగమే మాకు హక్కులు, స్వాభిమానం, గౌరవం ఇచ్చింది. అంబేద్కర్ గారు ఒక వ్యక్తి కాదుడ ఒక శక్తి, ఒక ఉద్యమం, ఒక మార్గదర్శకం" అని స్పష్టం చేశారు.



అలాగే, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా జరుగుతున్న అన్యాయాలపై పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించే వరకు ఉద్యమాలు ఆగవని తెలిపారు.
ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. "అంబేద్కర్ ఆశయాల సాధనే మా లక్ష్యం సామాజిక న్యాయం కోసం పోరాటమే మా దారి" అని నాయకులు పునరుద్ఘాటించారు ఈ కో కన్వీనర్ చంద్రారెడ్డి సుగుణప్ప రఘు నారాయణస్వామి యశ్వంత్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు కార్యక్రమంలో దళిత సంఘాలుసంఘాలు పాల్గొన్నారు.



# హక్కులను కాపాడుకుందాం- ప్రమాదంలో రాజ్యాంగం

### రాయలసీమ శకుంతల

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ప్రసాధించిన రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అణగారిన వర్గాలతోపాటు, ప్రతి ఒక్కరిపైన ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్,వైఎస్ ఆర్ ఐ సి సి నెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు.డా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో రాయలసీమ శకుంతల . అశోక్ నగర్ వద్ద వున్న నిరాశ్రయ వసతి గృహంలో శకుంతల నాయకత్వంలో డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, లబ్ది చేకూరేలని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని, ఆర్థిక అసమానతలు పోవాలని తదితర అంశాలు పొందుపరుస్తూ ఆయన రచించిన రాజ్యాంగానికి నేటి పాలకులు తూట్లు పడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులకు విలువ లేకుండా పాలక వర్గాలు వ్యవహారిస్తున్న తీరు భాధ కలిగిస్తుందాన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ ప్రజలకు అందించిన హక్కుల కోసం పోరాడాలని అప్పుడే రాజ్యాంగం ప్రసాధించిన హక్కులు కాపాడుకోగలమని ఆమె పిలుపునిచ్చారు. నివాళ్లు అర్పించిన వారిలో ,కేర్ టెకర్ మహిళలు, ధరణి తదితరులు పాల్గొన్నారు..





# అంబేద్కర్ ఆశయాలే సమాజానికి దిక్సూచి

**తెలంగాణ మలిదశ ఉద్యమకారుడుఏర్పుల రాజు ఘన నివాళి**

**సంగారెడ్డి: ఆందోల్ జోగిపేట్ ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఏర్పుల రాజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సమాజానికి ఉద్దేశించి ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు.

**అంబేద్కర్ మార్గమే ప్రగతి పథం**
బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆయన ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని ఏర్పుల రాజు కొనియాడారు. "చదువుకో, సంఘటించు, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపు నేటి యువతకు, ముఖ్యంగా సామాజిక మార్పు కోసం తపించే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

**సమాజానికి సందేశం: ముఖ్యాంశాలు**
ఏర్పుల రాజు తన ప్రసంగంలో సమాజ హితం కోరి పలు కీలక విషయాలను పంచుకున్నారు:అసమానతల నిర్మూలన: కుల, మత విభేదాలకు అతీతంగా మానవత్వాన్ని గౌరవించినప్పుడే అంబేద్కర్ కలలుగన్న సమసమాజం సాధ్యమవుతుంది.విద్యతోనే సాధికారత: అణగారిన వర్గాల అభివృద్ధికి విద్యే ఏకైక మార్గమని, ప్రతి బిడ్డకు నాణ్యమైన చదువు అందాలని ఆయన ఆకాంక్షించారు.




హక్కుల రక్షణ: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూనే, బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి: ప్రత్యేక రాష్ట్ర సాధనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ఎంతటి కీలక పాత్ర పోషించిందో గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ కలిసి నడవాలని కోరారు.
"మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం వెనుక అంబేద్కర్ గారి జీవితకాల కృషి ఉంది. ఆయనను కేవలం విగ్రహాల రూపంలో పూజించడం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను మన నిత్య జీవితంలో ఆచరించడమే మనం ఇచ్చే నిజమైన నివాళి." ఏర్పుల రాజు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, హత్నూర మండల్ కొన్యాల గ్రామ నివాసినిసమాజంలో ఇంకా వేళ్ళూనుకుని ఉన్న వివక్షను తొలగించడానికి యువత నడుం బిగించాలని, అంబేద్కర్ చూపిన శాంతియుత మరియు ప్రజాస్వామ్య మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని ఏర్పుల రాజు స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో. ఏ శంకరయ్య,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు , మొగులయ్య. గౌతమ్. దేవదాస్ ప్రమోద్ పలువురు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# హోటళ్ల పై రెవిన్యూ అధికారులు మెరుపు దాడులు

### మూడు సిలిండర్లు సీజ్

### - అధిక రేట్లతో టిఫిన్ లు అమ్మితే చర్యలు

**బేతంచెర్ల ప్రతినిధి , ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలోని హోటళ్లపై ఆర్ ఐ హేమంత్ రెడ్డి మరియు వీఆర్వో మధు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. విజయ కిరణం దినపత్రికలో రంగాపురంలో అధిక రేట్లతో టిఫిన్ అమ్మకాలు అనే వార్త సోమవారం ప్రచురించగా, అందుకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని పలు హోటల్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కొన్ని హోటల్స్ లో ఇళ్లల్లో వాడే గ్యాస్ సిలిండర్లు హోటల్లో వాడుతుండగా , రెవెన్యూ అధికారులు మూడు సిలిండర్లను సీజ్ చేసి గొడన్ కు పంపినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అనంతరం ఆర్ ఐ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ... తాసిల్దార్ నాగమణి ఆదేశాల మేరకు హోటల్ లపై దాడులు నిర్వహించామని అన్నారు. హోటల్ యజమానులు కమర్షియల్ సిలిండర్లు వాడాలని అంతేకాకుండ టిఫిన్ రేట్లు అధికంగా పెంచితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోటల్ యజమానులకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు .





# జోగిపేటలో మహనీయుల జయంతోత్సవ సభ

**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో ఏప్రిల్ మాసాన్ని పురస్కరించుకొని మహనీయుల జయంతి సభను నిర్వహించడం జరిగింది ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ అదేవిధంగా జయంతి సభను విజయవంతం చేయడం కోసం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసాన్ని పురస్కరించుకొని బాబు జగ్జీవన్ రావ్ మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల యొక్క జన్మదిన పురస్కరించుకొని ఏప్రిల్ మాసం అనగానే మహనీయుల మాసంగా వర్ణిస్తూ మహనీయుల అందరిని ఒకే వేదికపై చూపిస్తూ వారు చేసినటువంటి త్యాగాలు వారు సమాజానికి ఇచ్చినటువంటి మార్గదర్శకాలు అన్నింటిపై క్లుప్తంగా వివరించడానికి వ్యక్తులు వచ్చి వక్తలు ఇచ్చినటువంటి సందేశాన్ని అందరూ కచ్చితంగా విని దాన్ని మన గ్రామాలలో ఉన్నటువంటి యువతకు చేరే విధంగా బహుజన బాంధవులు అంబేద్కర్ వాదులు పూలేవాదులు బాబు జగ్జీవన్ రావ్ వాదులు అందరూ ఒకే వేదికపై ఉన్న సందర్భంగా మనమందరం కలిసి మహానైయులు చూపినటువంటి మార్గంలో నడిచే విధంగా అందర్నీ ఏకతాటిపైకి తెచ్చే బాధ్యత మనందరిపై ఉన్నదని భావిస్తూ ఇంకా ముందు ముందు జరగబోయే కార్యక్రమాలను మరింత కంటే ఎక్కువ భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో విజయవంతం జరిగే దిశగా అందరం కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు డాకూరి శంకరయ్య పొట్టి పల్లి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ఎంపీ నాగరాజు





**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బాబు ను ఎంపీ బస్తిపాటి నాగరాజు పరామర్శించారు.. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ.ఎం.సీ వార్డులో చికత్స పొందుతున్న బాబును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు..అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారుద

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం సీజ్



**గుత్తి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్** గుత్తి మండలం పరిధిలోని ఎంగిలి బండ సమీపంలో పంట పొలాల్లో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం సీఐ రామారావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దాదాపు 88 బస్తాలు బియ్యాన్ని ఎస్సై అమీర్ ఖాన్ ఏఎస్ఐ రామాంజనేయులు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉప్పలపాడు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఓర్వకల్లు మండలంలోనిఉప్పలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ ఏఐటియుసి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నవ్యాంధ్ర విద్యార్థి జెఎసి రాష్ట్ర కన్వీనర్ అయ్య స్వామి తదితరులు మాట్లాడుతూ సమానత్వం సామాజిక న్యాయం హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అని అన్నారు. అన్నగారినా వర్గాల గౌరవానికి ఆయన చూపిన దారి భారతదేశాన్ని సమానత్వ సమాజంగా మార్చే శక్తిగా నిలిచిందని వారు అన్నారు సమాజ నిర్మాణంలో భాగ్యస్వాములు కావాలని వారు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ అధినేత నాగరాజు ఉప్పలపాడు గ్రామ నాయకులు అయ్యా స్వామి రాజు రమేష్ గిరి గంగరాజు కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# సామాజిక న్యాయం అంబేద్కర్ చూపిన మార్గం

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు.సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ, మురళీ,మైసయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్,యాదగిరి,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.



# ఓబులవారిపల్లి క్రాస్ రోడ్డు లో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి

## గ్రామాలలో బైక్ ర్యాలీ.





**ఓబులవారిపల్లి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్.**
భరతమాత ముద్దుబిడ్డ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ వేడుకలను ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై రహదారి ఓబులవారిపల్లి క్రాస్ రోడ్డు లో నిర్వహించడం జరిగినది, వైకోటకు చెందిన నియోజకవర్గ సీనియర్ నాయకులు సి డి నాగేందర్, వై కోట మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, నూకనపల్లి కు చెందిన ఓరంపాడు సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఓబులవారిపల్లి క్రాస్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు మన అంబేద్కర్ బోధించిన ఆశయలకు అనుగుణంగా మనందరం ఆయన అడగజాడల్లో నడిచినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని, ఈ దేశానికి ప్రతి ఒక్కరికి దిక్సూచి అని, ప్రపంచానికి మార్గదర్శకుడని అలాంటి మహనీయుడు జన్మించిన దేశంలో భూమిలో మనం పుట్టడం ఎంతో పుణ్యం గర్వకారణం అని వారు పేర్కొన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని పాణ్యం చిన్నయ్య, ఎంపీటీసీ చీర్ల దుర్గ ప్రసాద్, మైనారిటీ నాయకుడు జమీర్ అక్బర్ భాష ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించడం జరిగినది, గాజుల ఎంపీటీసీ నరసింహులు మాజీ సర్పంచ్ చిన్నయ్య రైల్వే కోడూరు యువనేత బియ్యాల రమణయ్య జెడ్ హెచ్ డి సి కాలనీ నరసింహులు చిన్నఓరంపాడుమాజీ సర్పంచ్ పెంచలయ్య ఆల ఈశ్వరయ్య సురేష్ బాబు పాణ్యం చిన్నయ్య కొవ్వూరి శ్రీహరి కొప్పల సుబ్రహ్మణ్యం తదితరులు ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కడప చెన్నై రహదారిలోని కస్తూర్బా కళాశాల వరకు బైక్ పై ర్యాలీగా ఆయన అభిమానులు ప్రజలు బయలుదేరి వెళ్లి అక్కడి నుండి ఏపీఎండిసి మంగంపేట వరకు అక్కడ నుండి ఐలరాశి పల్లి ఓబులవారిపల్లి పోటికివారిపెల్లి బొంత వారి పల్లి తదితర గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది, అంబేద్కర్ నామాలతో నినాదాలతో పాటలతో డిజె సౌండ్ తో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగినది, అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న అందరికీ గొప్ప విందు ఏర్పాటు చేయడం జరిగినది.

.........................

**కస్తూర్బా కళాశాలలో బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి,**

............................

ఓబులవారిపల్లి మండలం కడప చెన్నైలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది, ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శ్రావణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ పాటించాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని అందరూ ఆయన గురించి చదువుకొని ఆయనని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని గొప్ప విద్యావంతులు కావాలని ఆమె అన్నారు,



.........................

**బొంత వారి పల్లి గ్రామస్తులు అంబేద్కర్ కు నివాళులు,**

............................

మండల కేంద్రం ఓబులవారిపల్లె లోని బొంత వారి పల్లి గ్రామస్తులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆటోలపై ఆయన చిత్రపటాలు ఉంచి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు,రైల్వే కోడూరు విద్యుత్ సౌధ కార్యాలయంలో డి ఈ సుదర్శన్ రెడ్డి యోగానంద్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది కార్యక్రమంలో ఏఈ కిరణ్, సుబ్రహ్మణ్యం వీరయ్య భాషా ప్రభుదాసు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేయడం జరిగినది,




పుల్లంపేట పెనగలూరు చిట్వేలి మండల కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులునాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అలాగే గాదెల గ్రామంలో గ్రామస్తులు యువకులు అందరూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా చిన్నఓరంపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా జై భీమ్ నినాదాలు చేసుకుంటూ వచ్చారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు యువకులు పాల్గొని జై భీమ్ జై భీమ్ అంటూ ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు,



## జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన రైల్వే కోడూరు నేతలు.



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 14 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తాడేపల్లిలోని ఆయన నివాసములో కలుసుకున్నట్లు మంగళవారం రాష్ట్ర వైసిపి కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ తెలిపారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఓబులవారిపల్లి మండల ఇన్చార్జి వత్తులూరు సాయి కిషోర్ రెడ్డి చిట్వేలి మండల ఇన్చార్జి చెవ్వు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ విక్రం రాజు ఆయనతో పాటు జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు, ఈ సందర్భంగా వారు రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలపై అధినేత దృష్టికి తీసుకెళ్లి ఆయనతో చర్చించినట్లు వారు తెలిపారు, ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో నాయకులందరూ కార్యకర్తలతో కలిసి పనిచేయాలని సమిష్టిగా అన్ని కార్యక్రమాలు ప్రజా సమస్యలపై ప్రభుత్వముతో పోరాటం చేయాలని పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి ముందుకు పోవాలని అధినేత వారికి సూచించినట్లు ఆయన తెలిపారు,

# కర్నూలులో గంజాయి నియంత్రణపై కఠిన చర్యలు

### ఇద్దరు యువకులను డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించిన పోలీసులు

### ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ప్రత్యేక దృష్టి- శిక్ష కంటే మార్పుకే ప్రాధాన్యం

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 14)**
కర్నూలు జిల్లా పోలీస్ శాఖ గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగల్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో కల్లూరు మండలం కస్తూరినగర్‌లోని వినాయక్ ఘాట్ సమీపంలోని సెంట్రల్ ప్లాజా వద్ద గంజాయి సేవిస్తూ బానిసలైన ఇద్దరు యువకులను ఈగల్ సిబ్బంది గుర్తించారు. నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ ఆధ్వర్యంలో ఎస్సై సుజన్ కుమార్, హెచ్‌సీ ఎలీసా వెంటనే స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు వచ్చిన సమాచారంతో చర్యలు చేపట్టిన పోలీసులు, యువకుల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో



ఉంచుకుని శిక్షాత్మక చర్యల కంటే సరిదిద్దే దిశగా ముందడుగు వేశారు. వారి తల్లిదండ్రుల అనుమతి తీసుకుని, తమిళనాడులోని కాట్పాడి వద్ద ఉన్న న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. గంజాయి వంటి డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. ఒకసారి ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదైతే ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు.
గంజాయి పీల్చినా, పెంచినా, పంపిణీ చేసినా కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పిల్లలు ఒంటరిగా ఉండటం, ఇంటికి ఆలస్యంగా రావడం, కళ్లలో ఎర్రదనం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఎవరైనా కనిపించినట్లయితే వెంటనే డయల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వినియోగం నుంచి యువతను దూరంగా ఉంచేందుకు సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలని, కర్నూలు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని సీఐ విక్రమ సింహ పిలుపునిచ్చారు.

## కొన్న్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి

# 135వ జయంతిని ఘనంగా







**హత్నూర :14 ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్)**
హత్నూర మండలం కొన్న్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు కుల మత లకు తేడా లేకుండా పండగ వాతావరణంలా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పాలంచ సందీప్ ఉపాధ్యక్షులు గంధగాళ్ల శాంతి కుమార్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మరియు దళిత నాయకులు మరియు ఎస్ కే యదుల్లా ఎన్ఐసియు ఎన్ ఐ సి యు అధ్యక్షులు ప్రభు లింగం గంధగాళ్ల ప్రసాద్ మాదిగ బుచ్చింద్ర మాదిగ మరియు యూత్ అంబేద్కర్ యూత్ నాయకులు ఊర్లో ఉన్న చిన్నలు పెద్దలు ఒక పండగ వాతావరణం తలపించే లాగా ఊరంతా ఆ మహనీయుని ర్యాలీగా తీసి నివాళులర్పించారు వీరందరూ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక సజీవ ప్రభాతం సంస్కృత రాజకీయ దార్శనీకుడు అని కొనియాడారు ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన మహా జ్ఞాని అని పేర్కొన్నారు. ఆయన ఒక కేవలం నాయకుడే కాకుండా ప్రపంచ గమనాన్ని ప్రభావితం చేసిన గొప్పతత్వవేత్త అని అన్నారు అంబేద్కర్ను మరో బుద్ధుడు బోధిసత్వినిగా అభివర్ణించిన, ఆయన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం వంటి విలువలను భారతదేశానికి పరిచయం చేసిన మహనీయుడిగా పేర్కొన్నారు కుల మత నియంత్రిత్వాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన యోధుడిగా ఆయనను స్మరించుకున్నారు జై భీమ్ అనేది కేవలం నినాదమే కాకుండా శక్తితో ముందుకు సాగడం స్వచ్ఛమైన జీవితం గడపడం సంపదను సృష్టించే జీవన విధానమని అన్నారు ప్రస్తుతం రిజర్వేషన్లు జరుగుతున్న లోపాలు, దళితుల ప్రతిభ పై జరుగుతున్న దాడులు ఆందోళనమని తెలిపారు. డిలీమిటేషన్ పేరుతో దక్షిణ భారత రాష్ట్రాల్లో ప్రజా ప్రతినిధుల స్థానాలను తగ్గించే ప్రయత్నాలు అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధమని విమర్శించారు బహుజన రాజ్యాధికారాన్ని కుల నిర్మూలన సిద్ధాంతం తో సాధించడం ద్వారా అంబేద్కర్ కు నిజమైన నివాళి అర్పించచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువజన నాయకులు గొల్ల కురుమ సంఘ నాయకులు మరియు వార్డ్ మెంబర్లు బేకరీ రాజు మాదారం నాగరాణి ఏర్పుల ఎల్లమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు





## రాజేష్ నాయుడు కుటుంబానికి అండగా ఉంటాం.

**కుటుంబ సభ్యున్ని కోల్పోయాం అని కన్నీళ్లు పెట్టిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఈ రోడ్డు ప్రమాదంలో నమ్మకస్తుడిని కోల్పోయాం అన్న భాధగా ఉంది.**

**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 14,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పి ఏ గా గత 20 ఏళ్లుగా ఉంటున్న రాజేష్ నాయుడు (39) సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి డ్రైవర్ బ్రహ్మంకు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
బైరెడ్డి పి ఏ రాజేష్ నాయుడు, బైరెడ్డి డ్రైవర్ బ్రహ్మంలు సోమవారం మోటార్ బైక్ పై రాజేష్ నాయుడు అమ్మమ్మ (అవ్వ గారి ఊరు) గూడూరు గ్రామం లోని జాతరకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం రాత్రి 11.20 గంటల సమయంలో కె. నాగలాపురం గ్రామంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద మోటారు బైక్ స్లో చేయడం, అప్పటికే వెనుక లోడ్ తో కర్నూలు వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి మోటారు బైక్ ను ఢీ కొట్టడం వల్ల ఇద్దరు క్రింద పడడం, బ్రహ్మం ఒక వైపు క్రింద పడగా, రాజేష్ నాయుడు లారీ క్రింద పడడం వల్ల అక్కడికక్కడే మృతి చెందారు.
సి. బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన రాజేష్ నాయుడు పాత్రికేయుడుగా పనిచేస్తూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి నమ్మకస్తుడిగా మారి, విలేకరి వృత్తి మానుకొని బైరెడ్డి పి ఏ గా ఉంటున్నారు.
రోడ్డు ప్రమాదం తెలుసుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీవ్ర ఆందోళనకు గురై ఉటా ఉటినా ఢిల్లీ నుంచి వచ్చి మంగళవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన రాజేష్ నాయుడు భార్య, ఇద్దరు పిల్లలను అతుక్కొని కన్నీళ్లు పెట్టి మీకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా కుటుంబంతో కలిసి ప్రయాణిస్తూ, నాన్నకు నాకు చేదోడువాదోడుగా ఉంటున్న రాజేష్ నాయుడు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మనలను విడిచి వెళ్లిపోయారన్న వార్త నన్నెంతో కలచివేసిందని, ఈ లోటు మాటల్లో చెప్పలేనిదని, ఇది నా కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్లే ఉందని, ఆయన లోటు ఎప్పటికీ భర్తీ కాలేనిదని,
దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.



**మంచి నమ్మకస్తుడిని - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.**
గత 20 ఏళ్లుగా తనకు పి ఏ గా పనిచేస్తూ తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా మంచిగా, అత్యంత నమ్మకంగా రాజేష్ నాయుడు ఉండేవారని, నాయుడు మరణం ఎంతో భాధేస్తోందని, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, వారిని తాము ఆధుకుంటామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి భరోసా ఇచ్చారు. రాత్రి వేళల్లో బైక్ ప్రయాణం మంచిది



కాదని తాను పదే పదే చెప్పేవారమని, తనను, తన కుటుంబాన్ని ఈ ప్రమాద సంఘటన తీవ్ర కలిసి వేసిందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మృతుడు రాజేష్ నాయుడు సమీప బంధువు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు కూడా ఆసుపత్రి వద్ద నాయుడు పార్థివదేహానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట వెళ్లి నివాళులు అర్పించారు.